ఏలూరు ఉష్ణోగ్రతలు
గరిష్ఠం: 35.0
కనిష్ఠం: 25.0



మెనూ ప్రకారం ఫుడ్ అందించాలి
ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ ప్రతాపరెడ్డి

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఏలూరు
జిల్లా వార్తలు



రమణక్కపేట సచివాలయం వద్ద ఆందోళన చేస్తున్న మహిళలు

సచివాలయం తలుపులు మూసి.. ఖాళీ బిందెలతో ఆందోళన

ముసునూరు, జూలై 9(ఆంధ్రజ్యోతి): రమణక్కపేట ఎస్సీ కాలనీ మహిళలు తాగునీటి కోసం సచివాలయం తలుపులు మూసివేసి బుధవారం ఖాళీ బిందెలతో ఆందోళనకు దిగారు. కాలనీలోని పంచాయతీ బోరులో విద్యుత్ మోటారు మరమ్మతుకు గురై ఇరవై రోజులు అయిందని, తాగునీటితో పాటు కనీస అవసరాలకు నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను సర్పంచ్, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకున్న నాథుడే లేడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడం లేదని మండిపడ్డారు. తాగునీరు ఇచ్చేవరకు ఇక్కడ నుంచి కదిలే ప్రసక్తే లేదని భీష్మించారు. దీంతో సచివాలయ సిబ్బంది సమస్యను ఎంపీడీవో బీ.ఏ సత్యనారాయణకు తెలిపారు. రెండు రోజుల్లో మోటారు బాగుచేసి నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని ఎంపీడీవో హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. అనంతరం ఎస్సీ కాలనీలో ఉన్న మంచినీటి బోరును ఎంపీడీవో పరిశీలించి కార్యదర్శి సుజాతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మోటారును బిగించే వరకు ట్యాంకర్లతో నీటి సరఫరా చేయాలని ఆదేశించారు.

రెండో విడత అక్షరాంధ్రకు 100 గంటల శిక్షణ : కలెక్టర్



ఏలూరు అర్బన్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): వయోజన విద్యలో భాగంగా చేపట్టిన రెండో విడత ఉల్లాస్-అక్షరాంధ్ర కార్యక్రమంలో జిల్లాలో ఈ ఏడాది 97,200మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు నిర్వహించనున్న 100గంటల శిక్షణను విజయవంతం చేసి సత్ఫలితాలను రాబట్టాలని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. కలెక్టరేట్‌లో సంబంధితశాఖల జిల్లా స్థాయి అధికారులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గతేడాది నిర్వ హించిన ఉల్లాస్-అక్షరాంధ్ర అమల్లో జిల్లా రాష్ట్రస్థాయిలో ద్వితీయస్థానంలో నిలిచిందన్నారు. జిల్లాలో 15-59 సంవత్సరాల మధ్య వయస్సుగల 3,16,441మంది నిరక్షరాస్యులను గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా గుర్తించగా వీరిలో ఆసక్తివున్న 97,200 మందిని ఎంపికచేసి అక్షరాస్యులుగా చేయాలని ఈ ఏడాది కార్యాచరణను ప్రారంభించామన్నారు. ఈనెల 20న మండలాల్లో వలంటరీ టీచర్లను గుర్తించి, ప్రతీ పదిమందికి ఒక టీచరును కేటాయిస్తారని, వలంటరీ టీచర్లు, రిసోర్స్ పర్సన్లకు శిక్షణ అనంతరం, ఆగస్టు 7నుంచి 100 గంటల తరగతులు నిర్వహిస్తారన్నారు. శిక్షణ ముగిసిన అనంతరం వచ్చే ఏడాది మార్చిలో పరీక్ష నిర్వహిస్తారని వివరించారు. వయోజనవిద్య జిల్లా నోడల్ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ గతేడాది జిల్లాలో నిర్వహించిన తొలివిడత ఉల్లాస్-అక్షరాంధ్ర కార్యక్రమంలో 27 మండలాల్లో నిరక్షరాస్యులైన 7,321మంది డ్వాక్రా గ్రూపుల మహిళలను గుర్తించి, వారిలో 7,286 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దామన్నారు. జడ్పీ సీఈవో శ్రీహరి, డీఆర్డీయే పీడీ విజయరాజు, డీఈవో వెంకటలక్ష్మమ్మ, ఐసీడీఎస్ ఈఈ మల్లిక, పంచాయతీరాజ్, మెప్మా అధికారులు పాల్గొన్నారు.



ఏలూరులో నిరసన తెలుపుతున్న కార్మిక సంఘాల నాయకులు

సార్వత్రిక సమ్మె విజయవంతం

ఏలూరు, జూలై 9(ఆంధ్రజ్యోతి) :కార్మికుల హక్కుల పరిరక్షణకై కార్మిక సంఘాల దేశ వ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా ఏలూరు జిల్లా వ్యాప్తంగా బుధవారం చేపట్టిన సార్వత్రిక సమ్మె విజయవంతమైంది. ఏలూరు నగరంతో పాటు, మండల కేంద్రాల్లో నిరసన తెలిపారు. నాలుగు లేబర్ కోడ్‌లు తమ పాలిటీ ఉరితాళ్లుగా మారాయని ఆవేదన వ్యక్తం చేస్తూ ఉరితాళ్ల తగిలించుకుని కార్మికులు ఏలూరులో వినూత్నంగా ఆందోళన చేపట్టారు. ప్రభుత్వ, ప్రైవేట్ సెక్టార్లలోని బ్యాంకులన్నీ మూత పడ్డాయి. దీంతో ఒక్కరోజులో జరగాల్సిన రూ.4వేల కోట్ల లావాదేవీలు స్థంభించాయి. డీసీసీబీతో పాటు చైతన్యగోదావరి గ్రామీణ బ్యాంకులో విలీనమైన వివిధ బ్యాంకు బ్రాంచిల సిబ్బంది సమ్మెలో పాల్గొన్నారు. ఎల్ఐసీ బ్రాంచిలు, పోస్టల్‌శాఖ సిబ్బంది నిరసనల్లో పాల్గొన్నారు. వివిధ బ్యాంకుల్లోని సిబ్బంది అంతా పశ్చిమగోదావరి జిల్లా బ్యాంకు ఉద్యోగుల సంఘం సమన్వయ సంఘం జిల్లా అధ్యక్షుడు దుగ్గిరాల శ్రీనివాస్ మోహన్, యూనియన్ బ్యాంకు జోనల్ కార్యదర్శి లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఆర్‌ఆర్‌పేట ఆంధ్రాబ్యాంకు జోనల్ కార్యాలయం వద్ద జరిగిన నిరసనలో పాల్గొన్నారు. వివిధ కార్మిక సంఘాల నగరంలో పవర్‌పేట నుంచి ఆర్‌ఆర్‌పేట వెంకటేశ్వర స్వామి గుడి వరకు నిరసన ప్రదర్శన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు నష్టాలను చేకూర్చే నాలుగు కార్మిక బోర్డులను రద్దు చేయాలని, 44 కార్మిక సంఘాల చట్టాలను యథాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయరంగానికి నష్టం కలిగించే చట్టాలను ఉపసంహరించుకోవాలని, 2020 విద్యుత్ సంస్కరణల బిల్లును ఉపసంహరించుకో వాలని నేతలు డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు.

మార్కెట్ మాటేమైంది?

మార్కెట్ కమిటీల నియామకంలో జాప్యం

ఏడాది కాలంగా ఎదురుచూపులు. రేపు, మాపు అంటూ ఊరిస్తూనే వచ్చారు. గతంలో మాదిరిగానే ఈసారి కూడా మార్కెట్ కమిటీల నియామకంలో భారీ జాప్యం. ఎమ్మె ల్యేలు ఎటూ తేల్చుకోలేక, సిఫార్సుల్లో స్పష్టత కొరవడి అది కాస్త స్థానిక నేతలకు అసంతృప్తి మిగిల్చింది. దేవాలయ కమిటీల్లో చోటు కోసం ప్రయత్నిస్తున్న వారిది ఇదే తీరు. ఇప్పటికే రెండు విడతలు మార్కెట్ కమిటీలను ప్రకటించారు. దేవాలయాలకు ఇప్పటివరకు తొలి జాబితా కూడా ప్రకటించలేదు. ఈనెల రెండో వారంలోనైనా ఈ నామినేటెడ్ జాబితాలు వెలువడుతాయని ఎదురుచూస్తున్నారు.

- ఏడాది గడిచినా ఇంకా నాన్చివేత
- పార్టీ సీనియర్ల పడిగాపులు
- ఎమ్మెల్యేలు సిఫార్సు చేసినా ఇంకా పెండింగే
- కేడర్‌లో అసంతృప్తి రాగాలు
- త్వరలోనే జాబితాలు రెడీ అంటూ మరోసారి సంకేతాలు



(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

నియోజకవర్గాల్లో పార్టీ విజయానికి చెమటోడ్చిన వారికి ప్రాధాన్యత కల్పించేలా మార్కెట్ కమిటీల చైర్మన్లుగా నామినేట్ చేసేవారు. దీర్ఘకాలికంగా ఈ ప్రక్రియ సాగుతూనే ఉంది. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మార్కెట్ చైర్మన్లుగా ప్రకటించడంలో జాప్యం చోటుచేసుకుంది. జిల్లాలో నూజివీడు, చింతలపూడి మార్కెట్ కమిటీలకు ఆది నుంచి జాప్యం ఎదురవుతోంది. తెలుగుదేశం అధికారంలో ఉన్న వైసీపీ రాజ్యమేలినా ఈ రెండుచోట్ల మార్కెట్ కమిటీల చైర్మన్లు నియామకంలో ఆలస్యమే తొంగి చూస్తోంది. చింతలపూడి మార్కెట్ కమిటీ 2014-19 మధ్యన ఒక్క దఫా కూడా అధికారికంగా ప్రకటించలేకపోయారు. చైర్మన్ పదవి కోసం అత్యధికులు పోటీపడడం ఒకెత్తయితే అప్పట్లో మంత్రిగా ఉన్న పీతల సుజాత ఎటూ తేల్చుకోలేకపోయారు. చివరి ఆర్నేళ్లలోపే ఎవరినో ఒకరిని నియమించి మమ అనిపించారు. ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గం కావడంతో సాధ్యమైనంత మేర మిగతా వర్గాలే ఈ పదవికి పెద్దఎత్తున పోటీపడేవారు.

వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మార్కెట్ కమిటీల్లో సామాజిక వర్గాల కోటా మేరకు నియామకం జరిగేలా చూసింది. చైర్మన్‌తో సహా డైరెక్టర్ల పదవులకు ఇదే పద్ధతిని ముడిపెట్టింది. తిరిగి టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈసారి కూడా జిల్లాలో దెందులూరు, ఏలూరు, ఉంగుటూరు మార్కెట్ కమిటీలకు చైర్మన్, పాలకవర్గాన్ని నామినేట్ చేశారు. చింతలపూడి మార్కెట్ కమిటీకి ఒకరిద్దరి పేర్లు పరిశీలనలోకి వచ్చినా అధికారికంగా నామినేట్ జరగకపోవడం చింతలపూడిలో కాస్తా అసంతృప్తే మిగిల్చింది. పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రతీసారి ఇదే జరుగుతుందని సీనియర్లు ఆగ్రహంతో ఉన్నారు. నూజివీడులోను ఇలాంటి సీనే కొనసాగుతోంది. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సీలకు రిజర్వ్ అయ్యింది. మంత్రి కొలుసు పార్థసారథి ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ చైర్మన్ ఎవరనేది ఇప్పటి వరకు ప్రకటించలేకపోయారు. గత ఐదేళ్లలోనే చైర్మన్ పదవికి ఎవరికి అప్పగించాలనే విషయం ఒక కొలిక్కి రాకపోవడం అప్పటి వైసీపీ మాజీ ఎమ్మెల్యే (మిగతా 8వ పేజీలో)

నేడే పాఠశాలల్లో మెగా పీటీఎం పండుగ

ఏలూరు అర్బన్, జూలై9(ఆంధ్రజ్యోతి):జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో గురువారం నిర్వహించనున్న మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ (పీటీఎం 2.0)ను ప్రతిష్ఠాత్మకంగా జరిపించాలని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యాశాఖ అధికారులతో పీటీఎం నిర్వహణపై జూమ్ కాన్ఫరెన్సు నిర్వహించారు. అతిథుల ఆహ్వానం, నమోదు, మొక్కలు పంపిణీ, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల తల్లిపేరుతో స్కూలు ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పీటీఎం కార్యక్రమాలు జరుగుతాయన్నారు. తల్లిదండ్రులు, విద్యార్థులకు పోటీలు నిర్వహించాలని కోరారు. ఇంటర్‌బోర్డు ఆర్ఐవో యోహాన్, డీఈవో వెంకటలక్ష్మమ్మ, సమగ్రశిక్ష ఏపీసీ పంకజ్ కుమార్, ప్రైవేటు విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

అమ్మా నాన్నా.. మా బడికి రండి!



ఏలూరు రూరల్ : 'అమ్మా నాన్నలకు నమస్కారం మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కోసం ఈనెల 10న మా బడికి రండి' అంటూ విద్యార్థులు ఆహ్వాన పత్రికలు అందిస్తున్నారు. మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి తమ తల్లిదండ్రులతో పాటు గ్రామ పెద్దలు, విద్యాశాఖ అధికారులకు ఆహ్వానం పలుకుతూ శనివారంపేట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆ పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో గ్రీటింగ్స్‌ను ఆహ్వాన పత్రికలుగా రూపొందించారు. విద్యార్థులు వీటిని తయారు చేసి ఇప్పటికే పంపిణీ చేశారు. విద్యార్థుల్లోని సృజనాత్మక శక్తిని వెలికి తీయడంతో పాటు కార్యక్రమంలో వారిని ప్రత్యక్షంగా భాగస్వామ్యాన్ని చేయాలన్న లక్ష్యంతో ప్రత్యేకంగా కార్డులు తయారు చేయించి వారితోనే పంపిణీ చేయిస్తున్నట్టు హెచ్‌ఎం ప్రకాశ్ తెలిపారు.



జెండా ఊపి రైలును ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, అధికారులు

అరుణాచలం రైలుకు పచ్చ జెండా

- ప్రారంభించిన కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ

నరసాపురం/భీమవరం టౌన్, జూలై 9(ఆంధ్రజ్యోతి): నరసాపురం - తిరువణ్ణామలై (అరుణాచలం) ప్రత్యేక రైలు రెగ్యులర్ చేయిస్తామని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ చెప్పారు. నరసాపురం రైల్వేస్టేషన్ నుంచి బయలుదేరే తిరువణ్ణామలై ఎక్స్‌ప్రెస్‌కు విప్ నాయకర్‌తో కలిసి బుధవారం ఆయన పచ్చ జెండా ఊపారు. ఇద్దరూ భీమవరం వరకు రైలులో ప్రయాణించారు. భీమవరంలో ఎమ్మెల్యే పులపర్తి అంజిబాబు వారికి స్వాగతం పలికారు. పాలకొల్లు, భీమవరం, ఆకివీడు, కైకలూరు స్టేషన్లలో కూటమి నాయకులు పెద్ద ఎత్తున్న రైలుకు స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి వర్మ మాట్లాడుతూ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు ప్రాంత ప్రజలు అరుణాచలం వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారానికి మూడుసార్లు నడిపేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. నరసాపురం- చెన్నై వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు అనుమతి రైల్వే బోర్డు వద్ద పెండింగ్‌లో ఉందని, నరసాపురం స్టేషన్‌లో పనులు పూర్తి కాగానే ఈ రైలు ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వ విప్ నాయకర్ మాట్లాడుతూ ప్రతిపాదనలో ఉన్న రైళ్లను పట్టాలెక్కించేందుకు కేంద్ర మంత్రి కృషి చేయాలన్నారు. పొత్తూరి రామరాజు, రైల్వే ఏడీఆర్ఎం కె.శ్రీనివాసరావు, డీసీఎం రాంబాబు,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోడూరు యూపీ పాఠశాల కొనసాగింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ముదినేపల్లి, జూలై 9(ఆంధ్రజ్యోతి): కోడూరులోని మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలను యథాతథంగా కొనసాగిస్తూ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఈ యూపీ పాఠశాలను డీ గ్రేడ్ చేసి బేసిక్ ప్రైమరీ పాఠశాలగా మార్పు చేస్తూ గతంలో విద్యాశాఖ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేశారు. ఈ మేరకు సమాచారం రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కార్యాలయం నుంచి ఏలూరు జిల్లా విద్యాశాఖాధికారికి బుధవారం సాయంత్రం అందింది. డీవైఈవో రవీంద్ర భారతి కమిషనర్ ఆదేశాలను మండల విద్యాశాఖాధికారికి తెలిపారు. యూపీ పాఠశాల స్థాయి తగ్గించి ప్రైమరీ పాఠశాలగా మార్పు చేయడంతో 6, 7, 8 తరగతులు చదివేందుకు దూర ప్రాంతంలోని ముదినేపల్లి, పెదపాలపర్రు హైస్కూళ్లకు విద్యార్థులు వెళ్లేందుకు ఎదుర్కొనే ఇబ్బందులపై 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనా లకు స్పందించిన ఉన్నతాధికారులు ఈ పాఠశాలను కొనసాగిం చేందుకే నిర్ణయం తీసుకున్నారు. ఈ స్కూలును కొనసాగించాలని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ సిఫార్సు చేయడం, ఇటీవల కలెక్టర్ ఆదేశాల మేరకు డీఈవో వెంకట లక్ష్మమ్మ కోడూరులో డీవైఈవో చేత విచారణ జరిపించారు. స్కూలును కొనసాగించాల్సిన అవసరాన్ని డీవైఈవో తన నివేదికలో పేర్కొనడంతో స్కూలు సమస్య పరిష్కారమైంది. దీంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

భూముల రీ సర్వే వేగవంతం చేయండి

- జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి



ఏలూరు, జూలై 9(ఆంధ్రజ్యోతి) : జిల్లాలో భూముల రీ సర్వే పనులను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి రెవెన్యూ, ల్యాండ్ సర్వే అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో పలు అంశాలపై బుధవారం ఆమె సమీక్షించారు. పైలెట్ ప్రాజెక్టుగా జిల్లాలో చేపట్టిన భూముల రీ సర్వేను నిర్దేశించిన సమయంలో గ్రామాల్లో పూర్తి చేయాలని సూచించారు. 22ఏ కింద అందిన దరఖాస్తులను నిబంధనల మేరకు ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. నిబంధనల మేరకు లేని దరఖాస్తులను అందుకు గల కారణాలను దరఖాస్తుదారులకు తెలిపి తిప్పి పంపాలన్నారు. అర్హులైన ప్రతీ కౌలురైతుకు సీసీ ఆర్‌సీ కార్డులను అందించేందుకు చర్యలు తీసుకోవా లన్నారు. ఎరువుల డిపోలను ఉమ్మడిగా తనిఖీలు నిర్వహించాలని,రికార్డుల పరంగా నిల్వలను తనిఖీ చేయాలన్నారు. జీవో 30 నంబర్‌ను అనుసరించి ఇళ్లస్థలాల కోసం అందించిన దరఖాస్తులను నిర్దేశిం చిన సమయంలోగా పరిష్కరించాలన్నారు. డీఆర్వో విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్‌రాజ్, ఆర్డీవోలు అచ్యుత్ అంబరీష్, రమణలు పాల్గొన్నారు.



నన్నయ వీసీ ప్రసన్నశ్రీని సత్కరిస్తున్న వర్సిటీ ప్రొఫెసర్లు

మానవ జీవితంలో కెమిస్ట్రీ కీలకం

నన్నయ్య విశ్వ విద్యాలయ వైస్ చాన్సలర్ ప్రసన్నశ్రీ

తాడేపల్లిగూడెం రూరల్, జూలై 9 (ఆంధ్ర జ్యోతి): ప్రపంచాన్ని రసాయనశాస్త్రం శాసించే స్థాయికి ఎదిగిందని ఆచార్య నన్నయ్య విశ్వ విద్యాలయ వీసీ ప్రసన్నశ్రీ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెంలోని ఆదికవి నన్నయ్య క్యాంపస్‌లో బుధవారం కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో రెండురోజుల అంతర్జాతీయ సదస్సు ప్రారంభించారు.వీసీ మాట్లాడుతూ కొవిడ్ మహమ్మారి తరువాత ఆరోగ్య వ్యవస్థ సంస్కరణలో అద్భుత పురోగతి సాధించామని మానవ జీవితంలో కెమిస్ట్రీ, ఫార్మసీ పాత్ర ఎంతో కీలకమైనదన్నారు. జన్యుచికిత్స వైద్యం అనేక ఆవిష్కరణల వైపు ప్రభుత్వం మళ్లిందన్నారు. ఫార్మా రంగం ఇటీవల ఎంతో విస్తరించిందన్నారు. ఆర్గానిక్, అనలిటికల్ కెమిస్ట్రీ పరిశోధనలకు ఎల్లప్పుడూ అవకాశం ఉంద న్నారు.

అమెరికా యూనివర్శిటీ ప్రొఫెసర్ కేవి రామానుజాచారి మాట్లాడుతూ ఓవర్ వ్యూఆఫ్ మెడిసినల్, ఇనార్గానిక్ కెమిస్ట్రీ అంశంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ అందించారు. చైనా నుంచి వచ్చిన చీఫ్ సైంటిస్ట్, యాంటీ క్యాన్సర్ బయోసైన్స్ డాక్టర్ ఎస్.నాగన్న కెమిస్ట్రీ విభాగంలో పలు అంశాలపై చర్చించారు. ఉప కులపతి డాక్టర్ ప్రసన్నశ్రీని సత్కరించారు. ప్రిన్సిపాల్ అశోక్, వీఎస్ఏ యూనివర్శిటీ ప్రొఫెసర్ రొహవాన్, సెమినార్ చైర్మన్ కేవి రామానుజాచారి, డైరెక్టర్ ఆచార్య జగన్మోహన రెడ్డి, కన్వీనర్ డాక్టర్ కే.దీప్తి, డాక్టర్ టీవి రామ్మోహన్, ఎన్ఐటీ వరంగల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ బి.శ్రీనివాస్ విద్యార్థులకు పలు అంశాలను వివరించారు.



పశుపోషణ వారోత్సవాల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం రూరల్, జూలై 9 (ఆంధ్ర జ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు రైతులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా పరిపుష్టి సాధించాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. తాడేపల్లిగూడెం మండలం వెంకట్రామన్న గూడెంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన వర్సిటీలో పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా రైతులకు అవగాహన సదస్సులో మాట్లాడారు. గేదెల పరిశోధనా శాల అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. ప్రస్తుతం ప్రభుత్వం 75 శాతం పశుగ్రాస విత్తనాలు అందించడమే కాకుండా నూరుశాతం రాయితీతో అభివృద్ధి చేసేదిశగా వెళ్తున్నామన్నారు. రైతులు అమ్మే పాలకు మంచి ధర వచ్చేలా అవకాశం కల్పిస్తామన్నారు. రైతు లకు విత్తనాలు అందించారు. బీజేపీ నియో జకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజి, బఫెలో రీసెర్చ్ సెంటర్ నిర్వాహకుడు డాక్టర్ ఆనంద్ కుమార్, వెటర్నరీ జేడీ మురళీకృష్ణ, డీడీ ఎల్‌కే సుధాకర్, సహాయ సంచాలకులు విజయ్ కుమార్, వైద్యులు మహేష్, సునీల్, పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశీ, పాలూరి వెంకటేశ్వరరావు, పశుమర్తి రామ్‌లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

చరిత్రలో నిలిచిపోయే నూతన ఆవిష్కరణలు చేపట్టాలి



మాట్లాడుతున్న ఏపీ నిట్ ఇన్‌చార్జి డైరక్టర్ డాక్టర్ రమణారావు

తాడేపల్లిగూడెం అర్బన్, జూలై 9 (ఆంధ్ర జ్యోతి) : దేశ చరిత్రలో నిలిచిపోయే నూతన ఆవిష్కరణలను చేపట్టాలని ఏపీ నిట్ ఇన్‌చార్జి డైరక్టర్ డాక్టర్ ఎన్వీ రమణారావు అన్నారు. నిట్ లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయో టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ ఐసీటీ అకాడమీ తదితర అంశాలపై రెండు వారాలుగా ఆన్‌లైన్‌లో జరుగుతున్న ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ కార్యక్రమం బుధవారంతో ముగిసింది. కార్యక్రమానికి బయో టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ సుదర్శన్ దీప అధ్యక్షత వహించగా డాక్టర్ రమణారావు మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు, యంత్ర అభ్యాసం వంటి సాంకేతికతల సహాయంతో నాణ్యమైన పరిశోధనలు చేపట్టేలా విద్యార్థులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ఆచార్యులదేనన్నారు. మద్రాస్ కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.పుష్ప వనం, ఐఐటీ ప్రొఫెసర్‌లు డాక్టర్ సంజయ్‌ఘోష్, డాక్టర్ పీ.కార్తిక్ సుబ్రహ్మణ్యం ఆన్‌లైన్‌లో మాట్లాడుతూ బయో ప్రోసెసింగ్, కంప్యూటేషనల్ టెక్నాలజీ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పీ.దినేష్‌శంకర్‌రెడ్డి, ఆచా ర్యులు డాక్టర్ శ్రీనివాసన్, డాక్టర్ నిషా అమర్ నాథ్ జోనియా, డాక్టర్ శారదా ప్రసన్న మాలిక్ తదితరులు పాల్గొన్నారు.



గ్రీన్‌ఫీల్డ్ హైవేపై ధర్నా చేస్తున్న రైతులు, గ్రామస్తులు

కాంట్రాక్టర్లు మోసం చేసి రోడ్డు వేయలేదని ధర్నా

చింతలపూడి, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డుపై వెంకటాపురం వద్ద శెట్టివారిగూడెం, వెంకటాపురం రైతులు, గ్రామస్తులు రోడ్డు వేస్తామని కాంట్రాక్టర్లు హామీ ఇచ్చి మోసం చేశారంటూ బుధవారం ధర్నా చేశారు. రైతులు ఆది జగన్, ధర్మారావు, ఉపేంద్ర మాట్లాడుతూ తమ గ్రామంపై హైవే రోడ్డు వేస్తున్నప్పుడు తమ పొలాల్లో ఉన్న దారిని ధ్వంసం చేశారని, వందేళ్ళుగా శెట్టివారి గూడెం, వెంకటాపురం వెళ్ళే రోడ్డు కూడా పోయిందని అప్పట్లో రైతులు అడిగితే రోడ్డు వేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు రోడ్డు నిర్మాణం పూర్తి కావస్తున్నా రోడ్డు వేయడం లేదని, ఫలి తంగా పొలాల్లోకి వెళ్లాలంటే దారీ తెన్ను లేదని, వారు వేసిన వంతెన కింద నుంచి పామాయిల్ లోడు లారీ కూడా వెళ్ళదని తమకు న్యాయం చేయాలని ధర్నా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సాయంత్రం వరకు ఎస్ఐ సతీష్‌కుమార్, రోడ్డు కాంట్రాక్టు తాలూకు ప్రతినిధులు వచ్చి ధర్నా విరమించుకోవాలని కోరారు. అయితే రైతులు, గ్రామస్తులు ఇచ్చిన హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రతినిధులు తాము ఎటువంటి హామీ ఇవ్వలేదన్నారు. రాత్రి 10 గంటల వరకు చర్చలు జరుగుతూనే ఉన్నాయి.

ఆడమిల్లి వద్ద కుంగిన బ్రిడ్జి.. రాకపోకలు కట్

ప్రత్యామ్నాయ మార్గాన్ని ఏర్పాటు చేయడంలో అధికారుల వైఫల్యం



ఏలూరు -జంగారెడ్డిగూడెం రోడ్డులో బ్రిడ్జి కుంగిపోవడంతో మూసివేసిన రహదారి

ఏలూరు క్రైం, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : అధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధుల వైఫల్యంతో ఆ రోడ్డు వెంబడి వెళ్ళే వారంతా నరక యాతన పడుతున్నారు. ఏలూరు-జంగా రెడ్డిగూడెం రోడ్డు ఎక్కడ బడితే అక్కడ గోతులు ఏర్ప డ్డాయి. ముఖ్యంగా ఆడమిల్లి వద్ద నాగుల చెరువు నుంచి వెళ్ళే పంటకాల్వకు ఆ గ్రామం వద్ద చిన్న బ్రిడ్జి ఉంది. బ్రిటిష్ కాలం నాటి బ్రిడ్జి. ఇది పాడైపోయి ఆరేళ్ళు అవుతున్నా అధికారులు కొద్దిపాటి మరమ్మతులు కూడా చేయలేదు. అటుగా నిత్యం ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రయాణిస్తున్నప్పటికి తమకు ఏమి కనపడనట్లుగానే వ్యవహరిం చడంతో ఆ బ్రిడ్జి శిథిలావస్థకు చేరింది. ఒక మాదిరి వర్షం వచ్చిందంటేనే అక్కడ రోడ్డుపై నీరు పొంగి పొర్లుతూ రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. ప్రస్తుతం ఉన్న బ్రిడ్జి తొలగించి ఎత్తైన బ్రిడ్జిని కట్టాలని నిపుణులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారుఅక్కడ రెండురోజుల క్రితం రోడ్డు మధ్యభాగంలో రెండు రంధ్రాలు పడి కుంగింది. దీంతో ద్విచక్ర వాహనాలు మినహా ఎలాంటి వాహనాలకు అనుమతి లేదు. ఇప్పుడు జంగారెడ్డిగూడెం నుంచి వచ్చేటప్పుడు కామవరపుకోట దాటిన తరువాత వడ్లపల్లి నుంచి ద్వారకాతిరుమల, వెంకటకృష్ణాపురం మీదుగా ఆడమిల్లి తిరిగి వెళ్ళాలి. ఏలూరు నుంచి వెళ్ళేటప్పుడు కూడా ఇదే పరిస్థితి. అదనంగా పది కిలోమీటర్ల వరకూ రావడమే కాకుండా సింగల్ రోడ్డులోనే ఇరువైపులా వాహనాలు రాకపోకలు కొనసాగడం ఇబ్బందికరంగా మారింది . బ్రిడ్జి కుంగిపోయి మూడు రోజులు అయినా రాకపోకలు నిలిపారే తప్ప ప్రత్యామ్నాయంగా సిమెంటు తూరలను పెట్టి ఆ పక్కనే దారిని ఏర్పాటు చేయకపోవడంపై వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ద్వారకాతిరుమల, జూలై 9 (ఆంధ్రజ్యోతి): మనిషి పుట్టిన నాటి నుంచి మరణించేవరకూ ప్రతీక్షణం ఏదో ఓ కొత్త విషయాన్ని నేర్చుకుంటూనే ఉంటాడు. అతడు నేర్చుకునే ప్రతీ అంశం వెనుక గుప్తంగా ఒక గురువు దాగి ఉంటాడు. సనాతన ధర్మం పాటించే భారతీయులకు గురుపౌర్ణమి ఓ ముఖ్యమైన పండుగ. ఈసారి గురుపౌర్ణమి గురువారం రోజున రావడం ఓ విశేషం. గురుపౌర్ణమి ప్రతీ ఏటా ఆషాడమాసంలో శుక్లపక్ష పౌర్ణమి నాడు వస్తుంది. దీనిని వ్యాస పౌర్ణమి అనికూడా అంటారు. సాక్షాత్తు భగవంతుని స్వరూపమే వేదవ్యాసుడు. వేదాలను విభజించి పురాణ ఇతి హాసాలను అందించిన మహానుభావుడు ఆయన. గురుపౌర్ణమి రోజున వేదవ్యాసుడు, విష్ణుమూర్తి, లక్ష్మీదేవిలను ఆరాధించడం మంచిదని చెబుతారు. ఈ పవిత్రమైన రోజున తమ జీవితానికి మార్గదర్శకులైన గురువులను సైతం పూజించి వారి ఆశీస్సులు తీసుకోవడం ఆనవాయితీ. హిందూమతంలో గురువును భగవంతునికి భక్తునికి అనుసంధాన కర్తగా భావిస్తారు. మనలోని సామర్థ్యాన్ని గుర్తించి... మనల్ని మరింత మెరుగుపరచి మనలో జ్ఞాన జ్యోతిని వెలిగించి ప్రగతి పథంలో నడిపించేవారే గురువులు. జ్యోతిష్యశాస్త్రం ప్రకారం నవ గ్రహాలలో గురువు అంటే సాక్షాత్తు పరబ్రహ్మ స్వరూపుడు. మనకు మంచి చెడు చెప్పేది గురువులే. వ్యాసుని మార్గాన్ని సనాతన వైదిక సంస్కృతిలో ఉన్న వారిని మాత్రమే అంటే వ్యాసపరంపరలో ఉన్నవారిని మనం గురు స్వరూపులుగా ఆరాధన చేస్తుంటాం. అలాంటి గురువులను ఆరాధించడం కోసమే గురుపౌర్ణమి తిథిని నిర్ణయించారు. గురులో 'గు' అంటే అంధకారం లేదా అజ్ఞానం.. 'రు' అంటే తొలగించుట అని అర్థం. ఎవరైతే వేదాలను తిరస్కరిస్తారో, ఎవరైతే శాస్త్రాలను వద్దంటారో...వ్యాస పరంపరను గౌరవించరో అటువంటి వారు గురువులు కాదని పండితులు చెబుతున్నారు. జ్ఞానాన్ని మనకి సంపూర్తిగా అందించేవారే గురువులుగా చెబుతారు.

గురువుకి వందనం

నేడు గురు పౌర్ణమి



గురుపౌర్ణమిని ఎందుకు జరుపుతారు

ఆదియోగి, ఆదిగురువైన మహాశివుడు ఆషాడ పౌర్ణమి నాడు సప్తమహర్షులకు జ్ఞానబోధన చేశాడని శివపురాణం చెబుతోంది. ఆషాడ పౌర్ణమి నాడు దత్తాత్రేయుడు తన శిష్యులకు జ్ఞానబోధ చేసిన రోజు అని దత్తచరిత్ర చెబుతోంది. వ్యాసమహర్షి ఈ రోజున సత్యవతి శంతనులకు జన్మించాడని కొన్ని సంవత్సరాల అనంతరం ఆయన ఇదే రోజున వేదాలను రుక్, యజుర్, సామ, ఆధర్వణ వేదాలుగా విభజించినట్లు ప్రతీతి. వ్యాస భగవానుడిని మానవాళి మొత్తానికి గురువుగా భావిస్తారు. ఎందుకంటే ఆయన వేదకాలపు సంస్కృతినంతా నాలుగు వేదాల్లో సంకలనం చేశారు. అందుకే ఆయనను వేదవ్యాసుడంటారు. పంచమవేదంగా పిలిచే మహా భారతాన్ని ఆయన రచించారు. అందుకే ఆయన పుట్టిన రోజును గురు పౌర్ణమి లేదా వ్యాసపౌర్ణమి అని అంటారు. మన భారతీయ సమాజంలో తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువుదే... ఆరోజు గురువును పూజించడం వల్ల తమకు కష్టాల నుంచి విముక్తి లభించి ప్రతీ రంగంలోనూ విజయం సాధిస్తామని ఉన్నత స్థానాలకు చేరుకుంటామని విశ్వాసం.

శక్తివంతమైన యోగం

హిందువులు ఈ గురుపౌర్ణమి నాడు సాయిబాబాను ఎక్కువగా ఆరాధిస్తారు. ఈ రోజున బాబా ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతాయి. ఈ ఏడాది గురుపౌర్ణమి జూలై 10 గురువారం నాడు రావడం విశేషం. అదే రోజు శక్తివంతమైన ఇంద్రయోగం ఏర్పడుతుందట. ఈ యోగసమయంలో మనం ఏ శుభకార్యం చేపట్టినా విజయవంతమవుతుందని జ్యోతిష్యులు చెబుతున్నారు. అలాగే దక్షిణామూర్తి ఆరాధన, దత్తాత్రేయ ఆరాధన చేయడం మంచిదంటారు. గురువులైన సాయిబాబా, దక్షిణామూర్తి, విఖనస మహర్షి తదితరుల ఫొటోలను శుభ్రపరచుకుని చందనం మాలవేయాలి. కొమ్ముశెనగలు తీసుకుని నానబెట్టి దండలా చేసి ఈ మాలను గురువులకు వెయ్యాలి. దీనివల్ల గురు బలం పెరుగుతుంది. గురుదేవతల పూజల తర్వాత జన్మ నిచ్చిన తల్లితండ్రులతో పాటు మనకు చదువులు చెప్పిన గురువులను సైతం పూజించి ఆశీస్సులు పొందాలి. ఈరోజున కొందరు సత్యన్నారాయణస్వామి వ్రతాన్ని నిర్వహిస్తుంటారు. ఈరోజు గురు పూజోత్సవం జరిపి గురువులకు కానుకలు సమర్పించి వారిని సత్కరించి ఆశీర్వాదం తీసుకుంటే మంచిది.

గురుపౌర్ణమి శుభముహూర్తం ఇదే

బ్రహ్మ ముహూర్తం : ఉదయం 4 గంటల నుంచి 4.50 వరకు
అభిజిత్ ముహూర్తం : ఉదయం 11-59 నుంచి 12.54 వరకు
విజయ ముహూర్తం: మధ్యాహ్నం 12.45 నుంచి 3.40 వరకు

ఎంత నిర్లక్ష్యం !

మెగా పీటీఎంను గిన్నిస్‌కు చేరువ చేసే ఏర్పాట్లలో తీవ్రజాప్యం

సమగ్ర శిక్షలో కొరవడిన సమన్వయం

ఎట్టకేలకు బుధవారం రాత్రి విట్నెస్ ఆఫీసర్ల రిజిస్ట్రేషన్లు పూర్తి

ఏలూరు అర్బన్, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థి ప్రగతే ప్రధాన లక్ష్యంగా గురువారం జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో నిర్వహిస్తోన్న మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ (పీటీఎం 2.0) ను విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషించాల్సిన సమగ్రశిక్ష జిల్లా ప్రాజెక్టు వర్గాల్లో లుకలుకలు ఒకొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న మెగా పీటీఎంను నూరుశాతం విజయవంతం చేయడం ద్వారా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌ను సాధించడానికి జిల్లాలో తనవంతు బాధ్యతను పూర్తిచేయడంలో సమగ్రశిక్షలో ఒకరిద్దరు మినహా కీలకమైన అధికారులు సహాయ నిరాకరణ ధోరణితో వ్యవహరించినట్లు తెలిసింది. ఆ మేరకు పీటీఎం కార్యక్రమాలు జరిగినట్టుగా విద్యాశాఖేతర అధికారులు /ఉద్యోగులు ఆయా పాఠశాలలకు హాజరై, పర్యవేక్షించడం ద్వారా వీడియోలను తీసి పంపితే, వాటిని గిన్నిస్ రికార్డ్ ప్రతినిధులు పరిశీలించి సంతృప్తి చెందితేనే వరల్డ్ రికార్డును ఇస్తారు. ఈ నిబంధన రీత్యా సమగ్ర శిక్ష ఉన్నతాధికారులు జారీచేసిన ఉత్తర్వుల మేరకు అన్ని పాఠశాలల్లో మెగా పీటీఎం కార్యక్రమాల పర్యవేక్షణ, నిర్ధారణలకు విద్యాశాఖేతర అధికారులను విట్నెస్ అధికారులు /నోడల్ అధికారులుగా నియమించి, వారి ఎంప్లాయి ఐడీ, ఆధార్ నెంబరు, సీఎఫ్ఎంఎస్ వివరాలతో రిజిస్ట్రేషన్ చేయాలని ఆదేశించింది. జిల్లాస్థాయిలో ఈ విట్నెస్ అధికారుల రిజిస్ట్రేషన్లను నూరుశాతం జరిగేలా చూసే బాధ్యతలను సమగ్రశిక్ష జిల్లా అధికారులకు అప్పగించింది. ఆ మేరకు పీటీఎం కార్యక్రమాలన్నింటినీ జిల్లా స్థాయిలో పర్యవేక్షించాల్సిన సమగ్ర శిక్షలోని ఒక సెక్టోరల్ ఆఫీసర్ కొద్దిరోజులుగా ముఖం చాటేస్తున్నట్టు కార్యాలయ వర్గాలు చెబుతున్నాయి. ఎంఈవో బాధ్యతల్లో వున్న ఆయనకు సమగ్ర శిక్షలో ఇన్‌చార్జి బాధ్యతలను కొన్నేళ్ల క్రితమే అప్పగించగా, కేవలం ప్రభుత్వమిచ్చే కారును వినియోగించుకోవడం మినహా, ఎస్ఎస్ఏలో విధులు నిర్వర్తించిన సందర్భాలు వేళ్లపై లెక్క పెట్టవచ్చునని చెబుతున్నారు.

ఇక తాజాగా అతి పెద్ద కార్యక్రమంగా గురువారం నిర్వహిస్తోన్న మెగా పీటీఎంలో ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం జిల్లాలోని 2256 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులులేని 93 క్లోజ్డ్ స్కూల్స్ మినహా మిగతావాటన్నింటికీ విట్నెస్ అధికారుల రిజిస్ట్రేషన్‌ను పూర్తిచేయడానికి బుధ వారం రాత్రి అయింది. వాస్తవానికి ఈ విట్నెస్ /నోడల్ ఆఫీసర్ల రిజిస్ట్రేషన్లు గత శనివారమే పూర్తి కావాల్సి ఉంది. మరోవైపు పాఠశాలల ప్రాంగణాల్లో నాటాల్సిన మొక్కలు సమకూర్చుకోవడం, వాటిని పాఠశాలలకు చేర్చడం, తదితర కార్యకలాపాల్లోను సమగ్రశిక్షలో సమ న్వయం లోపించిందని తెలుస్తోంది. ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేయడంలో కీలకమైన సెక్టోరల్ అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో డీఈవో అన్నీ తానై వ్యవహరించాల్సి వస్తోందని చెబుతున్నారు.



వాసవీ మాతకు 102 చిలకల మాల

పెనుగొండ, జూలై 9 (ఆంధ్రజ్యోతి) 102 గోత్రాలకు సూచికగా వాసవీ మాత వాహనమైన చిలుకను మాలపై 102 చిలుకలుగా తీర్చిదిద్దినట్లు ట్రస్టు అధ్య క్షుడు డాక్టర్ గోవిందరాజులు తెలిపారు. వాసవీ టెంపుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వాసవీ శాంతి ధామ్‌లో పూజలందుకుంటున్న వాసవీ మాతకు ఉమా రాజులు బుధవారం మాలను సమర్పించారు.

బర్డ్‌ఫ్లూ సాయం కోసం ప్రతిపాదనలు పంపాం

తణుకు, జూలై9 (ఆంధ్రజ్యోతి): బర్డ్ ఫ్లూ సాయమేది? అనే శీర్షికకు జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి డాక్టర్. కె.మురళీకృష్ణ స్పందించారు. బుధవారం ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని వేల్పూరు గ్రామంలో బర్డ్ ఫ్లూ సోకి కోళ్ళ ఫారాములో చనిపోయిన కోళ్ళకు, పాడైన గుడ్లకు, మేతకు సంబంధించి జరిగిన నష్టం అంచనా వేసి 58 లక్షల 53 వేల 006 రూపాయలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైన వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వరరావు, డీఆర్‌డీఏ పీడీ వేణుగోపాల్ , రిటైర్డ్ జిల్లా విద్యాశాఖాధికారి వెంకట రమణ

రెడ్‌క్రాస్‌కు అవార్డుల పంట

ఉత్తమ జిల్లాగా పశ్చిమకు అవార్డుతో పాటు ముగ్గురు అధికారులకు మెడల్స్

భీమవరం టౌన్, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ వార్షిక సర్వసభ్య సమావేశం-2025 బుధవారం విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్, రాష్ట్ర రెడ్‌క్రాస్ అధ్యక్షుడు ఎస్.అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరై-2022-23 సంవత్సరానికి ఉత్తమ సేవలందించిన అధికారులకు అవార్డులు అందజేశారు. పశ్చిమ గోదావరి జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ- 2022-23 సంవత్సరానికి ఉత్తమ జిల్లా అవార్డును జిల్లా చైర్మన్ డాక్టర్ భద్రిరాజు గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు. రెడ్‌క్రాస్ నిధుల సేకరణలో విశేష కృషి చేసిన జిల్లా వ్యవసాయ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డీఆర్‌డీఏ, ప్రాజెక్టు డైరెక్టర్ వేణుగోపాల్, రిటైర్డు జిల్లా విద్యా అధికారి ఆర్‌వీ రమణలను గవర్నర్ ప్రత్యేకంగా మెడల్స్‌తో సత్కరించారు. పశ్చిమ గోదావరి రెడ్‌క్రాస్ ఈ ఏడాది పలు ప్రతిష్టాత్మక అవార్డులు అందుకుంది. 2025 మేలో ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవం సందర్భంగా సేవల్లో విశిష్ట పాత్ర పోషించినందుకు జిల్లా కలెక్టర్ సి.నాగరాణి గవర్నర్ గోల్డ్‌మెడల్ లభించింది. 2025 జూన్‌లో తణుకు బ్లడ్ సెంటర్‌కు ఉత్తమ బ్లడ్ సెంటర్ అవార్డు లభించింది. తాజాగా ఉత్తమ జిల్లా అవార్డు కూడా అందుకోవడం గర్వకారణం. కలెక్టర్, రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షురాలు నాగరాణి జిల్లా రెడ్‌క్రాస్‌టీం, అవార్డు పొందిన అధికారులకు అభినందనలు తెలిపారు.

పాఠశాలల్లో బోధన-రచ్చపై ఆర్జేడీ విచారణ

ఏలూరు అర్బన్, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు బోధించాల్సిన మాధ్యమాలపై కొన్ని రోజులుగా రచ్చ జరుగుతున్న ఏలూరు మౌలానా అబుల్‌కలాం అజాద్ (మాకా) మున్సిపల్ ఉర్దూ హైస్కూలు, తూర్పువీధి ఉర్దూ హైస్కూలు విషయంలో బుధవారం పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (కాకినాడ ఆర్జేడీ) జి.నాగమణి ఏలూరు డీఈవో కార్యాలయంలో విచారణ నిర్వహించారు. మాధ్యమాల విషయంలో రెండుగా చీలిపోయిన వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులతో పాటు, రెండు పాఠశాలల టీచర్లతో వేర్వేరుగా మాట్లాడి సమస్య పరిష్కారానికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. టీచర్లు తెలుగు మాధ్యమంలో చదివినప్పటికీ విద్యార్థులకు బోధన మాత్రం ప్రభుత్వ నిబంధనల మేరకు తీసుకున్న నిర్ణయం ప్రకారం జరగాల్సిందేనని, ఎవరికీ సడలింపులు ఉండబోవని ఆర్జేడీ స్పష్టం చేవారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, పాఠశాలల పునర్వ్యవస్థీకరణ మేరకు ఇటీవల జరిగిన బదిలీల కౌన్సెలింగ్‌లో నూతన స్థానాలు పొందిన ఉపాధ్యాయులను ఇతర పాఠశాలలకు మార్చే ప్రసక్తే లేదన్నారు. విద్యార్థులకు బోధించే మాధ్యమాలను నిర్ణయించాల్సింది టీచర్లు కాదని, ప్రభుత్వానికే సర్వాధికారాలుంటాయని స్పష్టం చేశారు. ఆర్జేడీ విచారణకు హాజరైన టీచర్లలో కొందరు తాము ఉర్దూ లేదా ఇంగ్లీషు మీడియంలలో బోధించడానికి అభ్యంతరం చెప్ప బోమని లిఖితపూర్వకంగా అంగీకారాన్ని అధికారులకు అందజేయగా, మరికొందరు తాము ఆంగ్ల మాధ్యమంలో బోధించేది లేదని తేల్చి చెప్పినట్టు సమాచారం. అయితే ఈ అభిప్రాయాలను ఆర్జేడీవద్ద చెప్పిన టీచర్ల వివరాలు తెలియరాలేదు. ఇదిలా ఉండగా విద్యార్థులకు బోధించాల్సిన మాధ్యమం విషయంలో రచ్చ చేస్తున్న టీచర్లకు మరో అవకాశమిచ్చి, అప్పటికీ పద్ధతిని మార్చుకోకపోతే పొరుగున వున్న మరో డివిజన్‌లోని పాఠశాలలకు తాత్కాలికంగా పని సర్దుబాటు (వర్క్ అడ్జస్ట్‌మెంట్)పై పంపడం ద్వారా పరిస్థితిని చక్కదిద్దే చర్యలను పరిశీలిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై ఇంతవరకు అధికారిక నిర్ణయమేదీ తీసుకోలేదు. మొత్తంమీద గురువారం జరుగనున్న మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ ముగిసిన తర్వాత ఈ సమస్య పరిష్కారానికి తుదిచర్యలు తీసుకునే అవకాశం ఉంది.

పోషకాల గని..



మొక్కజొన్నతో ఆరోగ్యానికి మేలు

వర్షాకాలం వీటికి భలే డిమాండ్

జోరందుకున్న విక్రయాలు

ఈ సీజన్‌లో చిరు వ్యాపారులకు జీవనోపాధి

గణపవరం, జూలై 9 (ఆంధ్రజ్యోతి): చిటపట చినుకులు పడుతుంటే.. చింతబొగ్గుల నిప్పులపై కాల్చిన మొక్కజొన్న పొత్తులు తింటే ఆ టేస్టే వేరు.. ఆ ఆనందమే వేరు.. తక్కువ ఖర్చుతో అధిక ఆరోగ్యం అందించే మొక్కజొన్న పొత్తు ఈ సీజన్‌లో ఎక్కువగా లభిస్తుంది. చిరు వ్యాపారులు తోపుడు బళ్లపైన, చెట్ల కింద, రహదారుల వెంబడి కూడా ఈ మొక్కజొన్న పొత్తులు అమ్ముతూ పొట్టపోసుకుంటున్నారు. గత సీజన్‌తో పోల్చుకుంటే ఈ ఏడాది ధర పెరిగింది.



గణపవరంలో పొత్తులు విక్రయిస్తున్న వ్యాపారి

వర్షాలు ప్రారంభం కావడంతో వీధుల్లో, రహదారుల వెంబడి మొక్కజొన్న కండెలకు విపరీతమైన డిమాండ్ ఉంటుంది. ఏ మాత్రం చల్లగా ఉన్న వేడివేడిగా మొక్కజొన్న కోసం జనం ఎగబడుతున్నారు. రుచితో పాటు పోషకాలు, ఖనిజాలు విటమిన్లు అధికమే. ఈ ఏడాది హోల్‌సేల్‌లో ధర ఎక్కువగా ఉండటం, బొగ్గుల ధరలు పెరగటం కాస్త ఇబ్బందిగా ఉందని వ్యాపారులు చెబుతున్నారు. గత ఏడాది ఒకటి రూ. 10లకు విక్రయించగా ఈ ఏడాది కొన్ని ప్రాంతాల్లో సైజును బట్టి రూ.20 విక్రయిస్తున్నారు. హోల్‌సేల్‌గా కాల్చని పొత్తు రూ.14 నుంచి 15 వరకు అమ్ముతున్నారు. దుద్దుకూరు, రాజమహేంద్రవరం, సిద్ధాంతం, దొమ్మేరు ప్రాంతాలనుంచి కొనుగోలు చేసి విక్రయిస్తుంటారు.

ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు

బరువు తక్కువగా ఉండి బాధపడుతున్నవారికి మొక్కజొన్న పొత్తు తింటే మంచి ఫలితం కనిపిస్తుంది. కొంతకాలం పాటు వీటిని తింటే నీరసం తగ్గటం, బరువు పెరగటానికి దోహద పడతాయి. ముఖ్యంగా ఫోలిక్ యాసిడ్ గర్భిణులకు దివ్య ఔషధంగా ఉంటుంది. రక్తహీనతకు చెక్ పెడుతుంది. విటమిన్ బీ12 అధికంగా ఉంటుంది. మెదడుకు గ్లూకోజ్ అందించే విటమిన్ యాంటీ ఆక్సిడెంట్, విటమిన్ ఏ ఉంటుంది. ఎసిడిటీ, కొలెస్ట్రాల్, శరీరంలో చెడు వ్యర్థాలను నిర్మూలిస్తుందని, కిడ్నీ, క్యాన్సర్ సమస్యలను ఎదుర్కుంటుందని వైద్యులు చెబుతున్నారు. ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు మొక్క జొన్న నుంచి అందుతాయి. వీటిలో ఉండే బీటా కెరోటీన్ శరీరంలో చేరాక ఏ విటమిన్‌గా మారుతుంది. ఈ పోషకం కంటి చూపును మెరుగుపరుస్తుంది.

వ్యాధులను దరి చేరనివ్వదు



మొక్కజొన్న వ్యాధులను దరి చేరనివ్వదు. పీచుపదార్థం పుష్కలంగా ఉంటుంది. ఆహారం చక్కగా జీర్ణమవుతుంది. అజీర్తి నివారించి మలబద్ధక సమస్యను నివారిస్తుంది. పేగు క్యాన్సర్ దరి చేరనివ్వదు. మినరల్స్, మెగ్నీషియం, ఐరెన్, ఫాస్పరస్ వంటి ఖనిజాలు, విటమిన్లు, మొక్కజొన్నలో ఉండే కార్బోహైడ్రేట్లు రోగ నిరోధక శక్తిని అందిస్తాయి. ఎముకలను బలోపేతం చేస్తాయి. మొక్కజొన్న చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. చక్కటి రుచి ఆరోగ్యం, మేలు కలయికే మొక్కజొన్న పొత్తు.

-ఓంకార్‌నాథ్, ప్రభుత్వ వైద్యాధికారి, గణపవరం



పవన్ సమక్షంలో జనసేనలో చేరిన వైసీపీ జడ్పీటీసీలు

వైసీపీకి ఝలక్

- జనసేనలో పూర్వ పశ్చిమ నుంచి నలుగురు జడ్పీటీసీలు చేరిక
- జిల్లా పరిషత్‌లో పెరిగిన కూటమి బలం

భీమవరం/తాడేపల్లిగూడెం రూరల్/అత్తిలి/జంగారెడ్డిగూడెం, జూలై 9 (ఆంధ్రజ్యోతి): జిల్లా పరిషత్‌లో వైసీపీకి గట్టి దెబ్బ తగిలింది. పూర్వ పశ్చిమగోదావరి నుంచి ఆ పార్టీకి చెందిన నలుగురు జడ్పీటీసీలు జనసేనలో చేరిపోయారు. తాడేపల్లిగూడెం రూరల్ నుంచి ముత్యాల ఆంజనేయులు, జంగారెడ్డిగూడెం నుంచి పోలినాటి శ్రీనివాసరావు, పెరవలికి చెందిన కొమ్మిశెట్టి రామాంజనేయులు, అత్తిలి నుంచి అడ్డాల జానకి విజయవాడలోని జనసేన కార్యాలయంలో ఆ పార్టీలో చేరగా అధినేత పవన్ కల్యాణ్ వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. మంత్రి కందుల దుర్గేష్, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పావులు కదిపారు. వైసీపీ జడ్పీటీసీలను జనసేనలో కలిసేలా వారు చేసిన ప్రయత్నాలు ఫలించాయి. దీనివల్ల జిల్లా పరిషత్‌లో కూటమికి బలం పెరిగి నట్టయ్యింది. గతంలోనే జడ్పీ చైర్‌పర్సన్ తెలుగుదేశంలో చేరారు. చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం తీర్మానం పెట్టాలంటూ తాడేపల్లిగూడెంలో ఆ పార్టీ జిల్లా ముఖ్యనాయకులంతా ఒక దశలో సమావేశమయ్యారు. చట్టపరంగా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు అవకాశం లేకపోవడంతో నిరసన రూపంలో తీర్మానాలు ఆమోదం కాకుండా అడ్డుకోవాలని యోచించారు. వాస్తవానికి తాడేపల్లిగూడెంలో నిర్వహించిన సమావేశానికి 23 మంది జడ్పీటీసీలు మాత్రమే హాజరయ్యారు. మిగిలిన వారంతా అసంతృప్తి గళం వినిపించి సమావేశానికి దూరంగా ఉన్నారు. జడ్పీ సమావేశంలోనూ వైసీపీ రెండు వర్గాలుగా చీలి పోయింది. ఒక వర్గం చైర్‌పర్సన్‌కు మద్దతుగా నిలుస్తూ వస్తోంది. మరోవైపు జనసేనలో చేరిన జడ్పీటీసీలకు స్థానిక వైసీపీ నాయకులకు పొంతన లేదు. ఈ నేపథ్యంలో జనసేన నేతలు చేసిన ప్రయత్నాలు ఫలించాయి. ఒకేరోజు నలుగురు జడ్పీటీసీలు జనసేనలో చేరారు. ఫలితంగా జిల్లా పరిషత్‌లో కూటమికి బలం చేకూరినట్టయ్యింది.

ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి వర్మ ఆగ్రహం



మాట్లాడుతున్న కేంద్ర మంత్రి వర్మ

భీమవరంటౌన్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి వ్యాఖ్యలను కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తీవ్రంగా ఖండించారు. భీమవరంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రశాంతి రెడ్డికి ప్రతి ఒక్కరూ బాసటగా నిలవాలని, ప్రసన్నకుమార్ రెడ్డి పై జాతీయ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రసన్న కుమార్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని ఈ విషయంపై సీఎం చంద్రబాబు, హోం మంత్రి అనితతో తాను మాట్లాడతానని వర్మ అన్నారు. వైసీపీ కార్యకర్తల సమావేశంలో ఒక మహిళపై అనుచితంగా మాట్లాడటం ఆ సమావేశంలో చప్పట్లు కొట్టిన వైసీపీ శ్రేణుల స్పందన సభ్యసమాజం సిగ్గుతో తలదించుకు నేలా ఉందన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, మాజీ అధ్యక్షుడు నార్ని తాతాజీ, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోట గంగరాజు, భీమవరం ఈస్ట్ మండల అధ్యక్షుడు అడబాల శివ తదితరులు పాల్గొన్నారు.

దళిత మహిళనని అవమానిస్తున్నారు..



సర్పంచ్ మేరీ

మొగల్తూరు, జూలై 9(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న తనను అవమానిస్తున్నారని మొగల్తూరు సర్పంచ్ పడవల మేరీ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మొగల్తూరు పంచాయతీ పరిధిలో ఉపాధి పథకంలో చేపట్టే రహదారుల శంకుస్థాపనలో శిలాఫలకం ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న తనను ఎమ్మెల్యే ఫొటోకి వద్దు పక్కకు తప్పుకోమనడం ఎంతవరకు సమంజసమని, ఎస్సీ మహిళనని చులకనగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే తాను ప్రొటోకాల్‌ను పాటించడంలో ఎలాంటి వివక్ష చూపలేదని వివరించారు.

పట్టిసీమ నుంచి గోదావరి జలాల విడుదల

పోలవరం, జూలై 9(ఆంధ్రజ్యోతి): పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుంచి 5,564 క్యూసెక్కుల జలాలను పోలవరం ప్రాజెక్టు కుడి కాలువకు విడుదల చేసినట్టు ఈఈ ఏసుబాబు బుధవారం తెలిపారు. గోదావరి నీటి మట్టం 15 మీటర్లకు పైబడి ఉండడంతో 16 మోటార్లు 16 పంపుల ద్వారా నీటి విడుదల చేసినట్టు వివరించారు. కృష్ణా, ఉమ్మడి పశ్చిమ డెల్టాల సాగునీటి అవసరాల కోసం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మోటార్లు, పంపుల సంఖ్య పెంచడం జరుగుతుందన్నారు.

శ్రీదేవి వేగిరాజుకు అవార్డు



భీమవరం టౌన్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): భీమవరంలోని వైద్యరాజ వేగిరాజు కృష్ణంరాజు ప్రకృతి ఆశ్రమం నిర్వాహకులు శ్రీదేవి వేగిరాజు ప్రతిష్ఠాత్మకమైన సౌత్ ఇండియా ఉమెన్ అచీవర్స్ అవార్డు అందుకున్నారు. వైద్య రంగంలో శ్రీదేవి సేవలను గుర్తించి ట్విల్ సంస్థ 2025 సంవత్సరానికి గాను మెడికల్ సర్వీసెస్ విభాగంలో చెన్నైలో జరిగిన కార్యక్రమంలో పురస్కారం ప్రదానం చేశారు. దక్షిణ భారతదేశ స్థాయిలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీ నుంచి తనకు అవార్డు లభించినట్లు శ్రీదేవి వేగిరాజు తెలిపారు. చెన్నైలో అవార్డు అందుకుని భీమవరం విచ్చేసిన ఆమెకు ప్రకృతి ఆశ్రమం సిబ్బంది ఘన స్వాగతం పలికారు.

జిల్లా అంతటా 'ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్'



రిటైల్ దుకాణాల్లో తనిఖీలు

భీమవరం క్రైం, జూలై 9 (ఆంధ్రజ్యోతి): 'ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్' కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఆదేశాల మేరకు విద్యా సంస్థల సమీపాన ఉన్న రిటైల్ దుకాణాల్లో జిల్లా అంతటా పోలీసు యంత్రాంగం విస్తృత తనిఖీలు నిర్వహించింది. ఏపీని గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న డీజీపీ ఆదేశాల మేరకు ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ నిర్వహిస్తున్నట్టు ఎస్పీ అద్నాన్ నయీం అస్మి తెలిపారు. ఈ సందర్భంగా తన కార్యాలయంలో ఎస్పీ మాట్లాడుతూ నిషేధిత గుట్కా, ఖైనీ వంటి హానికర ఉత్పత్తులు విక్రయిస్తే దుకాణ యజమానులపై కేసులు నమోదు చేస్తామన్నారు. రెండు రోజులుగా నిర్వహిస్తున్న దాడులపై ఆయన ఆరా తీశారు. విద్యా సంస్థల్లో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగానికి సంబంధించి ఏదైనా సమాచారం ఉంటే తక్షణమే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం జరిగిన తనిఖీల్లో సీఐలు, ఎస్ఐలు, ఈగల్ టీమ్ అధికారులు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ద్వారకాతిరుమలలో విద్యార్థినులతో కలసి భోజనం చేస్తున్న ఫుడ్ కమిషన్ చైర్మన్ ప్రతాపరెడ్డి

మెనూ ప్రకారం ఫుడ్ అందించాలి

ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ ప్రతాపరెడ్డి



గుండుగొలనులో గుడ్ల నాణ్యత పరిశీలిస్తున్న ప్రతాపరెడ్డి

ద్వారకాతిరుమల, జూలై 9 (ఆంధ్రజ్యోతి): అధికారులు కక్కుర్తిపడకుండా మనస్సాక్షితో పనిచేసి విద్యార్థులకు సక్రమంగా మెనూ ప్రకారం భోజనం అందించాలని ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయప్రతాపరెడ్డి అన్నారు. ద్వారకా తిరుమల అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్‌లో ఉంచిన ఆహారపదార్థాల నిల్వలను పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఆహారాన్ని ఆయన స్వయంగా రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో పలుచోట్ల ఆకస్మిక తనిఖీలు చేశామన్నారు.ద్వారకా తిరుమల గురుకులంలో వర్కర్ల కొరతను గుర్తించామని, 682 మంది విద్యార్థులకు కేవలం నలుగురు పనివారున్నారని, 80 మందికి ఒక వర్కరు ఉండాలన్నది నిబంధనని కనీసం ఇంకో ఇద్దరిని నియమించేలా ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా పిల్లలతో కలసి భోజనం చేసి వంట చేసిన వారిని అభినందించారు.

పాఠశాలలు, రేషన్ షాపులు తనిఖీ

భీమడోలు జూలై 9 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పలు పాఠశాలలు, రేషన్ షాపులు, ఎంఎల్‌సీ పాయింట్లను బుధవారం విజయ ప్రతాప్‌రెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా ఏలూరు, భీమడోలు, ద్వారకాతిరుమల మండలాల్లో పర్యటించారు. తొలుత ఏలూరు మహాత్మ జ్యోతిబా పూలే బాలికల పాఠశాలలో వంటశాల, స్టోర్ రూమ్ పరిశీలించారు. గుడ్లు బరువు 45 నుంచి 55 గ్రాముల ఉండవలసిన గుడ్లు కొన్ని బరువు కేవలం 31 గ్రాములు ఉండం గమనించి వీటికి సంబంధించిన సప్లయర్స్ సంప్రదించి తక్కువ బరువు ఉన్న గుడ్లను వెంటనే రీప్లేస్మెంట్ చేయాలని, ఇక నుంచి ఇలాంటి పొర పాట్లు జరగకూడదని హెచ్చరించారు. ఫుడ్ మెనూ ప్రకారంగానే ఇస్తున్నారని హాస్టల్‌లో అన్ని సౌకర్యాలు బాగు న్నాయని విద్యార్థులు చెప్పారు. నచ్చని ఉప్మా తొలగించి ఎగ్ రైస్ ఇవ్వవలసిందిగా ప్రిన్సిపాల్‌కు సూచించారు. భీమడోలు మండలం గుండుగొలను గ్రామంలో ప్రభుత్వ రేషన్ షాపు, మండల పరిషత్ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వంటశాలలు పరిశీ లించగా పిల్లలకు వండే రైస్‌లో విటమిన్స్‌తో కూడిన ఫోర్టిఫైడ్ రైస్ ప్రభుత్వం ఇస్తున్నదని, ఈ రైస్ గంజి వార్చకూడదని ప్రభుత్వ నిబంధనలు ఉండగా వాటికి విరుద్ధంగా గంజి వంచుతున్నారని, దీనిపై విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జిల్లాలో ప్రతి పాఠశాలలో గంజి వంచకుండా స్కూల్ హెడ్మాస్టర్లకు సూచనలు చేయాలని ఆదేశించారు. పాతూరు ఎంఎల్ఎస్ పాయింట్ పరిశీలించారు. రేషన్ బియ్యం రేషన్ డీలర్లకు బస్తా ప్రకారం కాకుండా తూకం ప్రకారమే రేషన్ డీలర్లకు అందజేయాలన్నారు. తనిఖీల్లో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి నాగరాణి, పౌరసరఫరాల సంస్థ డీఎం శివ రామ మూర్తి, డీఎస్‌వో విలియమ్స్, లీగల్ మెట్రాలజీ, ఫుడ్ సేఫ్టీ అధికారులు పాల్గొన్నారు.

అబ్బయ్య చౌదరికి జైలు కూడు తినిపిస్తాం..

దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని
రూరల్ పోలీస్‌స్టేషన్ వద్ద కొల్లేరు మహిళల ఆందోళనకు సంఘీభావం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతమనేని

ఏలూరు రూరల్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): లీజు చెల్లించాలని తమకు న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్న కొల్లేరు మహిళలకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. "కోట్లాది రూపాయలు ఎగ్గొట్టి, అక్రమాలకి పాల్పడిన కొఠారు అబ్బయ్య చౌదరి సహా అతని గ్యాంగ్‌ను జైలుకు పంపి తీరుతాం.. సాంబార్ అన్నం తినిపిస్తాం... ఇది జరిగి తీరుతుంది.. కొల్లేరు అంశంలో ఏ తప్పు చేయలేదంటావా ? మీడియా వేదికగా, కొల్లేరు పెద్దలు సమక్షంలో బహిరంగ చర్చకు సిద్ధమా" అని ప్రభాకర్ సవాల్ విసిరారు. కొల్లేరు అంశంలో కోట్ల రూపాయలు దోపిడీ చేసింది నిజం కాదా ? తండ్రి కొఠారు రామచంద్రరావుతో పర్వతనేని బాబ్జీ, రంగరాజు ద్వారా రాయబారాలు జరిపింది నిజం కాదా ? తండ్రి రూ.5 కోట్లు చెల్లిస్తాం.. తప్పు అయింది, వదిలేయండని అన్నది నిజం కాదా ? పెద్ద మనుషుల ముందు తప్పు అయింది, క్షమించాలి అంటూ నీ తండ్రి రామచంద్రరావు లెంపలు వేసుకుని క్షమాపణ అడిగింది నిజం కాదా ? నీ అబద్ధాలతో జనాన్ని ఇంకా మోసం చేయలేవు..అబ్బయ్య చౌదరి అంటూ నిలదీశారు. "మీ ప్రాణానికి ప్రాణ భయం ఉందని, లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. మీ ప్రాణం ఎవరికి అవసరం అన్నారు. మీది ఒక పిక్ పాకెట్ స్థాయి.. అలాంటి వారికి ఎవరూ కూడా ప్రాణహాని తలపెట్టాలని అనుకోరు" అన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నన్నాళ్ళు ఇష్టారాజ్యంగా పరిపాలన చేసి, ప్రజలపై దౌర్జన్యాలు చేస్తూ, ప్రశ్నించిన నాయకులను హౌస్ అరెస్టులు చేస్తూ, మహిళల మీద సైతం తప్పుడు కేసులు బనాయించి, ప్రజా నాయకులపై రౌడీషీట్లు ఓపెన్ చేసి ఇబ్బంది పెట్టిన మీకు, నియోజకవర్గంలో శాంతిభద్రతల గురించి మాట్లాడే కనీస అర్హత కూడా లేదని చింతమనేని మండిపడ్డారు.

లీజు సొమ్ములు ఇవ్వకుంటే ఇంటికొచ్చి ధర్నా చేస్తాం..

మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి కొల్లేరులో చేపల చెరువులను లీజుకు తీసుకుని కోట్లాది రూపాయలు లీజు సొమ్ములు చెల్లించలేదని కొల్లేరు గ్రామాల మహిళలు, కూటమి నాయకులు బుధవారం ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. లీజు చెల్లించాలని, శ్రీపర్రు, కోమటిలంక తదితర గ్రామాల మహిళలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ధర్నాలో పాల్గొన్నారు. కొల్లేరు సంఘ నేతలు సైదు సత్యనారాయణ, టీడీపీ రూరల్ మండలం అధ్యక్షుడు నంబూరి నాగరాజు, నేతల రవిలు మాట్లాడుతూ అబ్బయ్య చౌదరి కొల్లేరు గ్రామాల ప్రజలకు చెల్లించవలిసిన రూ.10 కోట్లు చెల్లించలేని పక్షంలో ఆయన ఇంటి ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. అనంతరం అక్కడే వంటా వార్పు చేపట్టి తమ నిరసన తెలిపారు.



కోటదిబ్బ రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా చేస్తున్న కొల్లేరు వాసులు

విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం వద్దు

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికార కార్యదర్శి కె.రత్నప్రసాద్

ఏలూరు క్రైం, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు మౌలిక సదు పాయాల కల్పనలో నిర్లక్ష్యం చేయవద్దని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ అన్నారు. ఏలూరు అమీనాపేట ఏటిగట్టున ఉన్న సాంఘిక సంక్షేమ సమీకృత బాలుర వసతిగృహాన్ని బుధవారం ఆయన సందర్శించారు. వసతి గృహంలో బాలలకు అందిస్తున్న సౌకర్యాలపై పరిశుభ్రత, మంచినీరు, వైద్య సదుపాయాలు, ఆహార పదార్థాల నాణ్యత, రక్షణ వస తులపైన పరిశీలించాల్సి ఉందని అందులో భాగంగా బుధవారం ఈ వసతి గృహాన్ని సందర్శించామన్నారు. కిటికీలకు దోమల మెస్ లేకపోవడం వల్ల దోమల బెడద ఉంటుందని విద్యార్థులు తెలిపారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వసతి గృహానికి రానటువంటి విద్యార్థుల వివరాలు సేకరించి, బడికి రాని పిల్లలని గుర్తించి వారి తల్లి దండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి, తిరిగి పాఠశాలకు పంపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత అధికారులతో పాటు విద్యార్థులు కూడా పై విషయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యా ర్థుల రక్షణకు అధికారులు అప్రమత్తమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రాత్రి వేళలో విష జంతువులు వచ్చే అవకాశం ఉందన్నారు.



ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న రత్నప్రసాద్

పురుగుల మందు తాగి వృద్ధురాలి ఆత్మహత్య



ఏలూరు క్రైం/దెందులూరు, జూలై 9(ఆంధ్రజ్యోతి) : అనారోగ్యంతో బాధపడుతున్న ఒక వృద్ధురాలు పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. దెందులూరు మండలం మలకచర్ల గ్రామానికి చెందిన పెయ్యల సీతమ్మ(60)కి ముగ్గురు సంతానం. భర్త 15 ఏళ్ల క్రితం మరణించాడు. ఇద్దరు పిల్లలు కువైట్‌లో ఉంటున్నారు. మరొకరు దెందులూరులోనే ఉంటున్నారు. కొంత కాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న సీతమ్మ జీవితంపై విరక్తిచెంది ఈ నెల 8న రాత్రి పురుగుమందు తాగింది. పరిస్థితి విషమించడంతో ఏలూరు ప్రభుత్వాస్పత్రిలో చేర్పించగా బుధవారం ఉదయం మృతి చెందింది.ఈ సంఘటనపై ఆసుపత్రి వైద్యులు ఎమ్మెల్సీగా నమోదు చేసి ఆసుపత్రి ఔట్‌పోస్టు పోలీసులకు సమాచారమిచ్చారు. మృత దేహానికి పోస్టు మార్టం నిమిత్తం ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

చింతలపూడి, జూలై 9(ఆంధ్రజ్యోతి): మోటార్ సైకిల్ అదుపుతప్పి పడిపోయిన ఘటనలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న యువకుడు మంగళవారం రాత్రి మృతి చెందాడు. చింతలపూడిలోని ఒక మెడికల్ షాపులో పనిచేస్తూ ఈనెల 5న రాత్రి 9.30 గంటలకు స్వగ్రామం లింగపాలెం మోటార్ సైకిల్‌పై వెళ్తున్న తుల్లిమిల్లి త్రినాథ్(24) మోటార్ సైకిల్ అదుపు తప్పి కిందపడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. చింతలపూడిలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్య కోసం విజయవాడ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మంగళవారం రాత్రి మృతి చెందాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

బెల్ట్‌షాపు నిర్వహిస్తున్న వ్యక్తి అరెస్టు

తణుకు రూరల్, జూలై 9(ఆంధ్రజ్యోతి): తణుకు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని తణుకు రూరల్ మండలం ముద్దాపురంలో నిర్వహించిన దాడుల్లో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న ఒకరిని అరెస్ట్ చేసినట్టు తణుకు ఎక్సైజ్ సీఐ ఎస్.మణికంఠ రెడ్డి తెలిపారు. బుధవారం తణుకు రూరల్ మండలం ముద్దాపురంలో ఎక్సైజ్ సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న తుపాకుల శివ గణేశ్‌ను అదుపులోకి తీసుకుని అతడి నుంచి 6 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. సీఐ మణికంఠ రెడ్డి మాట్లాడుతూ అనధికారికంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్ఐ బి.లక్ష్మీ, కానిస్టేబుల్ కనక దుర్గ పాల్గొన్నారు.

రైలు నుంచి జారి పడిన వ్యక్తి మృతి

భీమవరం క్రైం, జూలై 9(ఆంధ్రజ్యోతి): రైలు నుంచి జారిపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీనికి సంబంధించి రైల్వే జీఆర్‌పీ ఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపిన వివరాల ప్రకారం ఉండి మండలం చెరుకువాడ గ్రామ సమీపంలో ఈ నెల 1న గుర్తు తెలియని రైలు నుంచి ఓ వ్యక్తి జారిపడటంతో క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఏలూరు ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్టు జీఆర్‌పీ ఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతదేహానికి సంబంధించి ఎవరైనా ఉంటే జీఆర్‌పీ పోలీస్ స్టేషన్ రైటర్ 97056 49492 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

భార్యా పిల్లల అదృశ్యంపై ఫిర్యాదు

భీమవరం క్రైం, జూలై 9(ఆంధ్రజ్యోతి) : తన భార్య పిల్లలు ఈ నెల 5వ తేదీ నుంచి కనిపించడం లేదంటూ భీమవరం మండలం రాయలం గ్రామానికి చెందిన బెల్లం సుబ్బారావు టూటౌన్ పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. టూటౌన్ ఎస్ఐ రామారావు తెలిపిన వివరాల ప్రకారం సుబ్బారావుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ నెల 5న ఆచంట వెళ్తున్నానని భార్య పిల్లలను తీసుకుని వెళ్లింది. ఫోన్ చేస్తే స్పందన లేదని, అన్నిచోట్ల వెతికినా ఫలితం లేకపోవడంతో సుబ్బారావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రామారావు తెలిపారు.

కట్నం కోసం వేధిస్తున్న భర్తపై కేసు

ఉండి, జూలై9(ఆంధ్రజ్యోతి): అధిక కట్నం కోసం వేధిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు ఉండి పోలీసులు తెలిపారు. ఉండి మండలం మహదేవపట్నం గ్రామానికి చెందిన పాలపర్తి శాంతికు 2018 ఫిబ్రవరిలో పాలకోడేరు మండలం మోగల్లుకు చెందిన నాగయ్యతో వివాహమైంది. ఆసమయంలో రూ.1.60 లక్షల నగదును, పావు కాసు బంగారం కట్నంగా అందించారు. వివాహానంతరం దురలవాట్లకులోనై భార్య శాంతిని వేధింపులకు గురిచేస్తున్నాడు. మరో రెండు లక్షలు అధికకట్నం తీసుకురావాలంటూ శారీరకంగా మానసికంగా వేధించడంతో బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ నజీరుల్లా తెలిపారు.



మల్లారంలో దగ్ధమవుతున్న ఇల్లు



దిబ్బగూడెంలో నిరాశ్రయులైన కుటుంబం

విద్యుదాఘాతంతో తాటాకిళ్లు దగ్ధం

వేలేరుపాడు, జూలై 9(ఆంధ్రజ్యోతి): అగ్ని ప్రమాదంలో బుధవారం మధ్యాహ్నం ఒక పూరిల్లు పూర్తిగా దగ్ధం కాగా సుమారు రూ.2లక్షలు ఆస్తి నష్టం సంభవించింది. మల్లారం గ్రామానికి చెందిన పద్దం సుందరయ్య అనే వ్యక్తికి చెందిన ఇంట్లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో క్షణాల్లోనే ఇళ్లు, ఇంట్లోని వస్తువులు కాలిబూడిదయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవ్వరూ లేకపోవడంతో చుట్టుపక్కలవారు మంటలు అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమించి చుట్టుపక్కలకు వ్యాపించకుండా అదుపు చేశారు. అగ్నిప్రమాదంలో ఇంట్లోని వస్తువులన్ని కాలిబూడిదవడంతో ఆ కుటుంబం కట్టుబట్టలతో రోడ్డునపడింది. ఘటనా స్థలాన్ని రెవెన్యూ అధికారులు సందర్శించి బాధితులకు ప్రభుత్వ పరంగా సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. సర్వస్వం కోల్పోయిన వీరికి సీపీఐ అనుబంధ సంస్థ ఏఐటీయూసీ ఆశ వర్కర్ల ఆధ్వర్యంలో బియ్యం, బట్టలు, వెయ్యి రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.

దిబ్బగూడెంలో ఇల్లు దగ్ధం..

జీలుగుమిల్లి: అంక న్నగూడెం పంచాయతీ దిబ్బగూడెంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల తాటాకిల్లు దగ్ధమైంది. గ్రామానికి చెందిన ముచ్చిక చిలకమ్మ దంపతులు ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో బుధవారం ఉదయం విద్యుత్ వైర్ల ద్వారా మంటలు వ్యాపించాయి. ఇల్లు పూర్తిగా కాలి బూడిదైంది. ఇంట్లో సామాగ్రి, దుస్తులు, రూ.50వేల నగదు, విలువైన పత్రాలు కాలిపోయాయని, ఆస్తి నష్టం రూ.3.50 లక్షలు ఉంటుందని బాధితులు తెలిపారు.

దాడి కేసులో ముగ్గురికి జరిమానా

ఏలూరు క్రైం, జూలై 9(ఆంధ్రజ్యోతి): ఇంటి తగాదా నేపథ్యంలో కర్రలతో దాడి చేసి చంపుతామని బెదిరించిన ముగ్గురిపై నేరం రుజువు కావడంతో ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో మూడు నెలల జైలు అనుభవించాలని ఏలూరు సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బండి రజని బుధవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం ఏలూరు వంగాయిగూడేనికి చెందిన ముక్కు గౌతమ్ కుమార్‌కు వారి ఇంటి పక్కనే ఉన్న వారితో స్థల వివాదం ఉంది. ఈ నేపథ్యంలో 2019 జూలై 21న దాసరి వీరాస్వామి, దాసరి రంగారావు, మిరియాల రాంబాబులు కలిసి ముక్కు గౌతమ్ కుమార్ అతని తండ్రిని కర్రలతో దాడి చేసి గాయపర్చి చంపుతామని బెదిరించారు. ఈ సంఘటనపై అప్పటి ఏలూరు వన్‌టౌన్ ఎస్ఐ ఎన్ఆర్ కిషోర్‌బాబు కేసు నమోదు చేసి ఛార్జిషీటు దాఖలు చేశారు. ఈ కేసు ఏలూరులోని సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో విచారించారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ బి.హేమలత వాదించగా హెడ్‌కానిస్టేబుల్ వై.ఎస్.మూర్తి సహకరించారు.

రెండు బైక్‌లు ఢీకొని ముగ్గురికి గాయాలు



రోడ్డు పక్కన పడిన క్షతగాత్రుడు

మొగల్తూరు, జూలై(ఆంధ్రజ్యోతి): మొగల్తూరు జాతీయ రహదారిపై బుధవారం సాయంత్రం ఎదురెదురుగా వస్తున్న రెండు బైక్‌లు ఢీకొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నరసాపురం నుంచి జాతీయ రహదారిపై ముత్యాలపల్లి వెళ్తున్న బైక్‌ను నల్లంవారి తోట నుంచి వస్తున్న మరో బైక్ ఢీకొనడంతో బైక్‌లపై ఉన్న ముగ్గురు వ్యక్తులు కింద పడటంతో తీవ్రంగా గాయపడ్డారు. 108 వాహనంలో క్షతగాత్రులను నరసాపురం ఏరియా ఆస్పత్రికి తరలించారు.

గాయపడిన వృద్ధురాలి మృతి

ఏలూరు క్రైం, జూలై 9(ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురైన గుర్తు తెలియని వృద్ధురాలు ఏలూరు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందింది. తేతలి - దువ్వ మార్గమధ్యలో గుర్తు తెలియని వాహనం గత నెల 24న ఢీకొనడంతో 70 ఏళ్ల వృద్ధురాలు తీవ్రంగా గాయపడింది.ఆమెను తణుకు ప్రభుత్వాస్పత్రికి తరలించగా మెరుగైన చికిత్స నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి గత నెల 26న తరలించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతున్న ఆమె బుధవారం ఉదయం మృతి చెందింది. ఈ సంఘటనపై ఆసుపత్రి వైద్యులు ఎమ్మెల్సీ గా నమోదు చేసి ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృత దేహానికి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రి మార్చురీకి తరలించారు.



వాహనాల తనిఖీలు

ఏలూరు క్రైం/కామవరపుకోట, జూలై 9 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీ అధికారులు బుధవారం పలు విద్యా సంస్థలకు సంబంధించిన 63 బస్సులను తనిఖీలు చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన 18 బస్సులపై కేసులు నమోదు చేసినట్లు ఏలూరు ఇన్‌ఛార్జి ఆర్టీవో ఎస్.బి.శేఖర్ తెలిపారు. విద్యా సంస్థలు పూర్తి స్థాయిలో ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులను తరలిస్తున్న బస్సుల్లో యాజమాన్యాలు తీసుకుంటున్నా భద్రతా చర్యలను అధికారులు పరిశీలించారు. ముఖ్యంగా పన్ను చెల్లించని, ఇన్సూరెన్సు డ్రైవింగ్ లైసెన్సు లేని తదితర అంశాలపై కేసులు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. కామవరపుకోట మండలంలో జంగారెడ్డిగూడెం ఆర్టీవో కె.డి.వి.రవిగోపాల్, ఇన్‌స్పెక్టర్ సి.హెచ్.సత్యనారాయణమూర్తి పలు వాహనాలను తనిఖీ చేశారు.

తల్లిపై కత్తిపీటతో దాడి

ముదినేపల్లి, జూలై 9(ఆంధ్రజ్యోతి): తాగిన మైకంలో ఒక వ్యక్తి కన్నతల్లిపై కత్తిపీటతో దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన ఘటన వాడవల్లిలో జరిగింది. గ్రామానికి చెందిన ఎన్. విజయ కుమార్ తల్లితండ్రుల వద్దే ఉంటున్నాడు. తరచూ తాగిన మైకంలో తల్లిదండ్రులపై దాడి చేస్తుంటాడు. మంగళవారం రాత్రి బాగా మద్యం తాగి వచ్చి అనారోగ్యంతో మంచంలో పడి ఉన్న తల్లి మేరిమ్మ తలపై కత్తిపీటతో దాడి చేశాడు. దీంతో ఆమె తీవ్రంగా గాయపడగా భర్త నాగేశ్వరరావు 108లో గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్ఐ వీరభద్రరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సెల్‌ఫోన్ మరమ్మతులపై ఉచిత శిక్షణ

పెదపాడు, జూలై 9(ఆంధ్రజ్యోతి): యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు సెల్‌ఫోన్ మరమ్మతులపై ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపింది. ఈనెల 21న ప్రారంభమవుతుందని, శిక్షణ కాల వ్యవధి 30 రోజులు అభ్యర్థులకు ఉచిత వసతితో కూడిన భోజన కార్యక్రమం ఉంటుందన్నారు. 19-45 సంవత్సరాల వయస్సు గల టెన్త్, ఆపై విద్యార్హత గల వారు అర్హులన్నారు. వివరాలకు 99486 5256, 90140 40780, 95330 79471 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

తహసీల్దార్‌ను సత్కరించిన జేసీ ధాత్రిరెడ్డి

జంగారెడ్డిగూడెం, జూలై 9(ఆంధ్రజ్యోతి): జిల్లా నుంచి ఇచ్చిన ప్రతి పనిని, రిపోర్టులను ఆలస్యం లేకుండా త్వరితగతిన పంపిన జంగారెడ్డిగూడెం తహసీల్దార్ కె.స్లీవజోజిని జేసీ ధాత్రిరెడ్డి అభినందించారు. బుధవారం కలెక్టరేట్‌లో తహసీల్దార్‌ను జేసీ సత్కరించారు.


జ్ఞాపికతో అభినందిస్తున్న జేసీ ధాత్రిరెడ్డి

విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్ అందజేత


విరాళంతో పాటు బుక్స్ అందజేస్తున్న జయబాబు

ఏలూరు రూరల్, జూలై 9 (ఆంధ్రజ్యోతి): ప్రతీ విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి సత్రం అధ్యక్షుడు దివ్వెల జయప్రకాశ్(జయబాబు) అని అన్నారు. బుధవారం కస్తూరిబా ఉన్నత పాఠశాల లో టెన్త్ విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభ కనబరిచిన ఇద్దరు విద్యార్థులకు 5వేల చొప్పున నగదు పురస్కారం అందజేస్తామన్నారు. గురువారం మెగా పెరెంట్స్ కమిటీ నిర్వహణకు రూ.5 వేలు విరాళాన్ని జయబాబు అందజేశారు. ఎంటీవీ సత్యకుమార్, ప్రధాన కార్యదర్శి ఊర రామకృష్ణారావు, చలువాది రవికృష్ణ, దేశీ నరసింహరావు, తమ్మన రాజబాబు, ఆర్ శివశంకర ప్రసాద్, పాఠశాల హెచ్‌ఎం మాధవీలత పాల్గొన్నారు.

పిచ్చికుక్క దాడిలో గాయపడిన వృద్ధురాలి మృతి


నీలిమ(ఫైల్)

జీలుగుమిల్లి, 9(ఆంధ్రజ్యోతి): పిచ్చికుక్క దాడిలో గాయాల పాలైన వృద్ధురాలు మృతి చెందిన సంఘటన తాటియాకుల గూడెం చోటు చేసుకుంది. ఇటీవల 6వ తేదీన జీలుగుమిల్లి పరిసర గ్రామాల్లో పిచ్చికుక్క దాడి చేసి 9మందిని గాయపరచింది. దీంతో పలువురు ఆస్పత్రిలో చికిత్స పొందారు. ఈ క్రమంలో తాటియాకులగూడెంకు చెందిన భూక్యా నీలిమ(65) జంగారెడ్డిగూడెం ఏరియా ఆస్పత్రిలో వైద్యం పొందుతోంది. పరిస్థితి విషమించడంతో ఏలూరు ఆస్పత్రిలో బుధవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆమె మృతదేహాన్ని ఇంటికి తరలించే ఏర్పాటు చేశారు. నీలిమ తాటియాకులగూడెం సమీప జాతీయ రహదారి పక్కన ప్లాస్టిక్ పూలదుకాణం, వ్యవసాయ పనిముట్లు అమ్ముకుని జీవనం సాగిస్తోంది.

ఉత్సాహంగా పల్లెపల్లెకు మన పత్సమట్ల

నిడమర్రు, జూలై 9(ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ పాలకులు చేసిన తప్పిదాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటిని సరిచేసి సమస్యలు పరిష్కరిస్తున్నామని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పేర్కొన్నారు. బుధవారం నిడమర్రు మండలంలో క్రొవ్విడి, బావాయిపాలెం, ఛానమిల్లి, సిద్ధాపురం గ్రామాలలో పల్లెపల్లెకు మన పత్సమట్ల కార్యక్రమం నిర్వహించారు. ఉదయం క్రొవ్విడి, బావాయిపాలెం గ్రామాల్లో జరిగన కార్యక్రమం జరిగిన కార్యక్రమంలో పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. ఇళ్ల స్థలాలు, రుణాలు మంజూరు చేయాలని కోరారు. సంబంధిత వినతి పత్రాలు ఎక్కువగా రాగా వాటిని స్వీకరించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

ఏడాది పాలనలో అభివృద్ధిని పరుగులు పెట్టించాం : చింతమనేని

పెదవేగి, జూలై 9(ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ఎన్నో అభివృద్ధి పనులను విజయవంతంగా పూర్తిచేసిందని, ప్రభుత్వం తొలి అడుగు విజయవంతమైందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పెదవేగి మండలం బాపిరాజుగూడెం, నడిపల్లి, విజయరాయి గ్రామాల్లో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ బుధవారం విస్తృతంగా పర్యటించి, ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమంపై ప్రజలకు వివరించారు. పార్టీనాయకులు బొప్పన సుధాకర్, మంచినేని శ్రీనివాసరావు, పెదర్ల రాంబాబు పాల్గొన్నారు.

సుస్థిర పాలన దిశగా కార్యాచరణ : ఎమ్మెల్యే చంటి

ఏలూరుటూటౌన్, జూలై 9(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సుస్థిర పాలనకు శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే చంటి పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ఏడాది కూటమి పాలనపై ఆరా తీశారు. ఈ సందర్భంగా పలువురు ఉచిత గ్యాస్ సబ్సిడీ సొమ్ము బ్యాంకుఖాతాలకు జమ కావడంలేదని తెలిపారు. ఇడా ఛైర్మన్ శివప్రసాద్, ఏఎంసీ ఛైర్మన్ పార్థసారథి, డిప్యూటీ మేయర్ వందనాల దుర్గాభవాని, కోఆప్షన్ సభ్యులు ఎస్‌ఎంఆర్ పెదబాబు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రోషన్‌ను కలిసిన నాయకులు



జంగారెడ్డిగూడెం, జూలై 9 (ఆంధ్రజ్యోతి): జంగారెడ్డిగూడెం పట్టణ టీడీపీ అధ్య క్షుడు కొండ్రెడ్డి కిషోర్ ఆధ్వర్యంలో చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ ను టీడీపీ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా అమెరికా పర్యటన పూర్తిచేసుకుని నియోజకవర్గానికి క్షేమంగా చేరుకున్న సంద ర్భంగా పూల మొక్క ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో రాష్ట్ర క్షత్రియ, శెట్టిబలిజ కార్పొరేషన్ల డైరెక్టర్లు నంబూరి రామచంద్రరాజు, చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు, సీనియర్ నాయకుడు పరిమి సత్తిపండు, మండలాధ్యక్షుడు సాయిల సత్యనారాయణ, రాష్ట్ర బీసీ సెల్ నాయకుడు రాజాన పండు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి బి.రాజ్‌పాల్ కుమార్, ఈడా శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఏజెన్సీలో రోడ్లు నిర్మించాలంటూ ధర్నా

పోలవరం, జూలై9(ఆంధ్రజ్యోతి): పోలవరం మండలంలో ఏజెన్సీలో రోడ్ల సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఏజన్సీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కుంజం రామారావు డిమాండ్ చేశారు. బుధవారం ఏజన్సీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ వింజరం పంచాయతీ వెంకటరెడ్డిగూడెం గ్రామానికి రోడ్డు వ్యవస్థ లేక ప్రజానీకం అవస్థలుపడుతున్నారని, గతంలో మంజూరైన రోడ్డుని కూడా నిర్మించని కారణంగా రోడ్డు గోతులు పడి వర్షపు నీరు నిలిచి తరచూ ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. వింజరం నుంచి వెంకటరెడిగూడెం మీదుగా రామన్నపాలెం రోడ్డు నిర్మించాలని కోరారు. కచేరి నుంచి రేపల్లెవాడ వరకూ రోడ్లు నూతనంగా నిర్మించాలని కోరారు. పీసా కమిటీ ఉపాధ్యక్షులు కొమరం రామారావు, కార్యదర్శి చెదల శివకుమార్ రెడ్డి, మడి వెంకటగిరి, కొమరం రామారావు, వలస బుచ్చిరాజు పాల్గొన్నారు.

వట్లూరులో 14న మెగా జాబ్‌మేళా

పెదపాడు, జూలై 9(ఆంధ్రజ్యోతి): ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో వట్లూరులోని సర్‌సీఆర్‌రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఎన్.జితేంద్రబాబు తెలిపారు. 14న జరిగే మెగా జాబ్‌మేళాలో సుమారు 30కి పైగా కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని, 2500 మందికి పైగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. టెన్త్, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, ఫార్మసీ, ఎంబీఏ, బీటెక్ విద్యార్హత గల 18-35 సంవత్సరాల లోపు యువతీ యువకులు అర్హులన్నారు. మరిన్ని వివరాలకు 81435 49464, 89785 24022, 94934 82414 నెంబర్లలో సంప్రదించాలన్నారు. ఇంటర్వ్యూకు ఉదయం 9 గంటలకు పూర్తి బయోడేటాతో హాజరు కావాలని జితేంద్రబాబు కోరారు.

మార్కెట్ మాటేమైంది?

(5వ పేజీ తరువాయి)

మేకా ప్రతాప అప్పారావు ఎటూ తేల్చుకోలేక చివరి ఆర్నెళ్లలోనే ఎన్నికల ముందు ప్రకటించారు. ఇప్పుడదే ఆన వాయితీని కొనసాగిస్తారా.. లేదా ఈసారైనా ప్రకటిస్తారా అనేది సందేహంగానే ఉంది.

మార్కెట్ కమిటీల్లో జాప్యమెందుకు? : మార్కెట్ కమిటీల ప్రకటనలో జరుగుతున్న జాప్యంపై కూటమిలోనూ భిన్నాభిప్రాయాలున్నాయి. జిల్లా వ్యాప్తంగా తొమ్మిది మార్కెట్ కమిటీలుండగా, వీటిలో చింతలపూడి, భీమడోలు, కైకలూరు, కలిదిండి, నూజివీడు కమిటీలను ఇప్పటివరకు ప్రకటించలేదు. కైకలూరు నియోజకవర్గంలో రెండింటికి ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఇప్పటికే సిఫార్సులు చేశారు. అయితే ప్రభుత్వ పరంగా క్లియరెన్స్ ఇవ్వలేదు. సాధ్యమైనంత మేర కూటమి పక్షాన ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే అభీష్టం మేరకే కమిటీలను ప్రకటించాలని ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారు. ఈ నేపథ్యంలోనే కమిటీల్లో ఛైర్మన్ పదవులు, డైరెక్టర్ పదవులు కూటమిలో భాగస్వామ్య పక్షాలకు చెందిన వారితో సమతూకంగా నియమించాలని కీలక నిర్ణయం కూడా జరిగింది. అయినా కమిటీలను నామినేటెడ్ చేయడంలో ప్రభుత్వ పరంగానే ఆలస్యం జరుగుతోంది. ఈ నెల రెండో వారం లేదా ఆ తర్వాత సాధ్యమైనంత మేర మార్కెట్ కమిటీలను రాష్ట్రవ్యాప్తంగా నామినేటెడ్ చేస్తున్నట్టు చెబుతున్నారు.


ఏలూరులో ఆశా కార్యకర్తల వినూత్న నిరసన


కుక్కునూరులో నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు



టి.నరసాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తలు

గళమెత్తిన కార్మికలోకం

కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దుకు డిమాండ్

ఏలూరుకార్పొరేషన్, జూలై 9(ఆంధ్రజ్యోతి) : కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శనలు, ధర్నాలు, నిరసనలతో జిల్లా హోరెత్తింది. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఏలూరు నగరంలో వామపక్షాల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. భారీ ప్రదర్శనలతో వీధులన్నీ కిటకిటలాడాయి. పవరుపేటలోని రైల్వేస్టేషన్ నుంచి ప్రారంభమైన ప్రదర్శన రమామహల్ సెంటర్ మీదుగా ఆర్ ఆర్ పేట పార్కు వద్దకు చేరుకుంది. ఆర్‌ఆర్ పేట పార్కు వద్ద ఏర్పాటు చేసిన సభకు కార్మిక సంఘాల నాయకులు డి.ఎన్.వి.డి.ప్రసాద్, బి.వెంకట్రావు, ఆర్.శ్రీనివాస డాంగే, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ఉమామహేశ్వరరావు, ఇఫ్టూ రాష్ట్ర సహాయ కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు బి.వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ కార్మిక చట్టాలు రద్దు చేస్తే సహించేది లేదన్నారు. ఎఐటీయూసీ, సీఐటీయూ, ఇఫ్టూ, తదితర కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● ఉంగుటూరు: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఉంగుటూరులో సి.ఐ.టి.యు. ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్మికులు, ఉద్యోగులు, స్కీం వర్కర్లు, ఆటో, ఫ్యాక్టరీ వర్కర్లు పాల్గొన్నారు. సి.ఐ.టి.యు. జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు, గుత్తికొండ వెంకట కృష్ణారావు, సీరా అప్పారావు, కొర్ని అప్పారావు, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ సభ్యులు పాల్గొని తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు.

● కొయ్యలగూడెం: కొయ్యలగూడెంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె విజయవంతమైంది. ప్రధాన రహదారిపై ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కార్మికహక్కులను కాలరాస్తూ కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేయాలనుకోవడం కార్మిక హక్కులను కాలరాయడమేనని సీపీఐ మండల కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు పేర్కొన్నారు. ప్రధాన సెంటర్‌లో ర్యాలీ, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఆంజనేయరాజు, సీపీఎం కార్యదర్శి రాంబాబు పాల్గొన్నారు.

● బుట్టాయగూడెం : సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) పిలుపు మేరకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం ఏజెన్సీలో సమ్మె విజయవంతమైనట్టు ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ సభ్యుడు కారం రాఘవ తెలిపారు. సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో నాయకులు, కార్మికులు ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటరులో రాస్తారోకో నిర్వహించారు. వెట్టి భారతి, తగరం బాబూరావు మాట్లాడగా నాయకులు కారం లక్ష్మీ, వి. వెంకటేశ్వరరావు, గోగుల పండు, జి.రమేశ్, బన్నె వినోద్, కె.నాగేశ్వరరావు, జి.ధర్మరాజు, చిన్నారెడ్డి పాల్గొన్నారు.

● ద్వారకాతిరుమల: కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని రైతు సంఘ జిల్లా అధ్యక్షుడు కట్టా భాస్కరరావు డిమాండ్ చేశారు. ద్వారకాతిరుమలలో వివిధ వర్గాల కార్మికులు ప్రధాన కూడలిలో మానవ హారంగా ఏర్పడి అక్కడ నుంచి నినాదాలు చేస్తూ ర్యాలీగా తహసీల్దారు కార్యాలయం వద్దకు బయల్దేరారు. లేబర్ కోడ్స్ పేరుతో యజమానులకు అనుకూలంగా చట్టాలు చేసి కార్మికులను వందేళ్ల వెనక్కి తీసుకెళ్లిందన్నారు.తక్షణమే లేబర్ కోడ్స్‌ను రద్దు చేయకుంటే నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. పలు సంఘాల నేతలు పాల్గొన్నారు.

● చింతలపూడి: దేశవ్యాప్త కార్మిక సంఘాలు ఇచ్చిన కార్మికుల హక్కుల పరిరక్షణకై సమ్మె పిలుపులో భాగంగా చింతలపూడిలో కార్మికులు భారీ ర్యాలీ జరిపారు. ర్యాలీలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ కార్మిక చట్టాలను నిర్వీర్యం చేయడం మానుకోవాలని పిలుపునిచ్చారు. బీజేపీకి వంతపాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్మిక చట్టాలకు గౌరవం ఇవ్వడంలేదన్నారు. ఎస్.కె.కాలేషా, దొంత కృష్ణ, పి.బాలకృష్ణ, గంధం అంజమ్మ, ఎన్.సరోజిని, పుణ్యవతి, అనురాధ, సత్యనారాయణ, పాండురంగారావు పాల్గొన్నారు.

● టి.నర్సాపురం: మండల కేంద్రమైన టి.నర్సాపురంలో ఆశ, అంగన్వాడీ, మిడ్డేమీల్స్, రవాణా రంగం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సమ్మె విజయవంతమైంది. సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కార్మిక చట్టాలను ఉల్లంగించి కార్మికులకు వ్యతిరేకంగా గంటల పని పెట్టిందని తక్షణమే పనిగంటల విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా నాయకులు గుడెల్లి వెంకట్రావు, సీఐటీయూ నాయకులు అనుమోలు మురళీ, విజయలక్ష్మి, ఝాన్సీ పాల్గొన్నారు.

● పోలవరం : సార్వతిక సమ్మెకు మద్దతుగా పోలవరం మండల కేంద్రంలో స్థానిక ఏటిగట్టు సెంటర్‌లో ఏపీ రైతు సంఘాల సమన్వయ సమితి మేరకు రైతు కూలీ సంఘం, ఆదివాసీ, అంగన్వాడీలు, ఆశ వర్కర్లు బుధవారం నినాదాలు చేసి నిరసన తెలిపారు. ఏజన్సీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కుంజం రామారావు, షేక్ బాషా, పీఎల్‌ఎస్ కుమారి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సొబ్బన రాజశేఖర్‌బాబు, సాయికృష్ణ, కె.రామారావు, డి.రాముడు, ఎం.వెంకటగిరి, బొరగం భూచంద్రం, జి. పాండవులు, డి.లక్ష్మి, సరస్వతి పాల్గొన్నారు.

● జంగారెడ్డిగూడెం: కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దుచేసే వరకు ఉద్యమిస్తూనే ఉంటామని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటేశ్వరరావు హెచ్చరించారు. దేశవ్యాప్త సార్వతిక సమ్మెలో భాగంగా బుధవారం జంగారెడ్డిగూడెంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించి అనంతరం ఆర్టీసీ బస్టాండు వద్ద బహిరంగ సభ నిర్వహించారు. ప్రజా సంఘాల నాయకులు ఎం.జీవరత్నం, కె.విఘ్నేష్, వై.వీర్రాజు, కెవి.రమణ,కుంచే వసంతరావు, జె.వి.రమణరాజు, పి.సూర్యారావు, ఎస్‌కె.సుభాషిణి పాల్గొన్నారు.

● వేలేరుపాడు: వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా వేలేరుపాడులో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె చేశాయి. సీపీఐ అనుబంధ సంఘాలకు చెందిన శ్రామికులు ఈ సమ్మెలో పాల్గొని ర్యాలీ చేశారు. అనంతరం అంబేద్కర్ సెంటర్‌లో మానవహారం నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీపీఐ, సీపీఎం నాయకులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

● కుక్కునూరు : కార్మికవ్యతిరేక లేబర్‌కోడ్‌లు తీసుకురావడం దుర్మార్గపు చర్య అని సీఐటీయూ మండల కార్యదర్శి వై.సాయికిరణ్, కార్మిక సంఘం నాయకులు స్వయం చంద్రరావు ప్రభుత్వాన్ని విమర్శించారు. బుధవారం కేంద్ర కార్మిక సంఘం, దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కుక్కునూరులో భారీ ప్రదర్శన నిర్వహించారు. కొత్తగా తీసుకొచ్చిన లేబర్‌కోడ్‌ల వలన కార్మికులకు అన్యాయం జరుగుతుందన్నారు. కుక్కునూరులో భారీ ప్రదర్శన నిర్వహించారు. కార్మిక సంఘాల నాయకులు నాగలక్ష్మి, సుజాత, పొన్నే లక్ష్మయ్య, నాగేంద్రరావు, కె.బాబూరావు, లక్ష్మయ్య, కే.కల్లయ్య పాల్గొన్నారు.

● లింగపాలెం: దేశవ్యాప్త సార్వత్రికసమ్మె మండలంలో విజయవంతమైంది. లింగపాలెం తహసీల్దార్ కార్యాలయం నుంచి బయలుదేరి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పిల్లి రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలు చేయడం దారుణమన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బాబూరావు, జయరాజు, సీఐటీయూ నాయకులు బీజేఎన్ కుమారి, ఈశ్వరి, ఎస్.కె.షరీఫ్, మస్తాన్ పాల్గొన్నారు.

● పెదవేగి: కార్మికుల భద్రతకు ముప్పు కల్గించే నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు, కార్మికులు బుధవారం పెదవేగిలో ప్రదర్శన చేసి, మానవహారం నిర్వహించారు. సీఐటీయూ జిల్లా నాయకురాలు ఎ.శ్యామలారాణి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు కార్మికుల హక్కులను కాలరాసేలా ఉన్నాయన్నారు. సీఐటీయూ నాయకులు భైగాని రమేష్, ఎం.కృష్ణవేణి, కె. అనూరాధ, టి.మల్లిక, ఎం.నిర్మల, బేబీ సరోజిని, ఆంజనేయులు, రోజా, వల్లి, తులసి, త్రివేణి, సుజాత, సుబ్బారావు, మౌనిక పాల్గొన్నారు.

● కామవరపుకోట: స్థానిక చౌతనా సెంటర్‌లో అంగన్‌వాడీ, ఆశ వర్కర్లు, ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. అందుగుల ఫ్రాన్సిస్, కంకిపాటి బుచ్చిబాబు, టి.వి.ఎస్. రాజు, శాంతకుమారి, వి.సౌభాగ్యలక్ష్మి, ఎన్.రత్నకుమారి, సిరిగినీటి జగదీశ్వరి, జి.సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, చలమాల శ్రీనివాసరావు, మీనుగుల దుర్గారావు, కూతాటి వెంకటేశ్వరరావు, నల్లమోతుల అప్పన్న, పర్సా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.


కొయ్యలగూడెంలో నిరసన తెలుపుతున్న నాయకులు


ఏలూరులో హమాలీ కార్మికుల నిరసన దృశ్యం


బుట్టాయగూడెంలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

పోలీస్ సిబ్బంది సంక్షేమమే ప్రధానం : ఎస్పీ



ఆస్పత్రిలో మాట్లాడుతున్న ఎస్పీ కిశోర్

ఏలూరు క్రైం, జూలై 9(ఆంధ్రజ్యోతి) : పోలీస్ సిబ్బంది సంక్షేమమే శ్రేయస్సుకు మార్గమని నేటి ఆధునిక యుగంలో వాతావరణంలో మార్పుల వల్ల యువతలో కూడా హార్ట్‌ఎటాక్‌లు సంభవిస్తున్నాయని దానిని నిర్మూలించాలంటే తరచుగా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని ఎస్పీ కేపీఎస్ కిశోర్ అన్నారు. పోలీస్ సిబ్బంది ఆరోగ్యానికి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని బుధవారం ఉదయం ఏలూరు కామినేని ఆసుపత్రిలో ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలుగుతారన్నారు. ఈ వైద్య పరీక్షలను బుధవారం నుంచి ఈనెల 30వ తేదీ వరకూ నిర్వహిస్తారన్నారు. రోజుకు 100 మంది సిబ్బందికి వైద్య పరీక్షలను నిర్వహిస్తూ 1969 మంది సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించడానికి ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవడం మన బాధ్యత అని పరీక్షలు చేయించుకోవడం వల్ల త్వరితగతిన వైద్య సమస్యలు గుర్తించి వాటి నివారణకు తగిన చర్యలు చేపట్టడానికి అవకాశాలుంటాయన్నారు. కార్యక్రమంలో కామినేని ఆసుపత్రి డాక్టర్ కొడాలి రామ్ ప్రసీన్, ఏలూరు డీఎస్పీ డి శ్రావణ్‌కుమార్, ఎఆర్‌డిఎస్పీ చంద్రశేఖర్, ఆర్ఐ పవన్‌కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు, ఆర్‌ఎస్‌ఐ సత్యనారాయణ, పోలీసులు పాల్గొన్నారు.

ఎస్పీకి వృద్ధ దంపతుల కృతజ్ఞతలు

వృద్ధ దంపతులను కొడుకు, కోడలు ఇంటి నుంచి వెళ్లిపోమనడంతో బాధితులు ఈనెల 5న ఏలూరు వచ్చి జిల్లా ఎస్పీ కేపీఎస్ కిశోర్‌కు స్వయంగా ఫిర్యాదు చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు గణపవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ మణికుమార్ వారి సిబ్బంది కలిసి తక్షణ చర్యలు తీసుకుని పరిష్కరించడంతో ఆ వృద్ధ దంపతులు బుధవారం ఏలూరు జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చి ఎస్పీ కిషోర్‌ను కలిసి స్వయంగా కృతజ్ఞతలు తెలిపారు. గణపవరం మండలం పిప్పెర గ్రామానికి చెందిన బసవ ధనలక్ష్మి ఆమె భర్త సత్యనారాయణలను కొడుకు, కోడలు ఆస్తి కోసం ఇంట్లో నుంచి వెళ్లగొట్టేందుకు వేధించడంతో నేరుగా జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఎట్టకేలకు సమస్య పరిష్కారం కావడంతో ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు.

సొసైటీలకు త్రిసభ్య కమిటీల నియామకం

పెదవేగి, జూలై 9(ఆంధ్రజ్యోతి): పెదవేగి సొసైటీ త్రిసభ్య కమిటీ ఛైర్మన్‌గా పెదవేగికి చెందిన తాతా సత్యనారాయణ ఎంపికయ్యారు. సొసైటీలకు త్రిసభ్య కమిటీలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో పెదవేగి సొసైటీకి త్రిసభ్య కమిటీ ఛైర్మన్‌గా తాతా సత్యనారాయణను ఎంపిక చేశారు. కమిటీ ఛైర్మన్‌గా ఎంపికైన సత్యనారాయణను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అభినందించారు.

● దెందులూరు: మండలంలో ఆరు చోట్ల సొసైటీలకు తిసభ్య కమిటీలను ప్రభుత్వం నియమించింది. సీతంపేట సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షుడిగా పెరుగుగూడెం మాజీ సర్పంచ్ యలమర్తి శ్రీనివాస్‌ను, సభ్యులుగా గంగాభవాని, రామచంద్రరావులను, దెందులూరు బ్యాంక్ అధ్యక్షుడిగా దెందులూరు క్లస్టర్ ఇన్‌చార్జిగా ఉన్న గారపాటి కొండయ్యచౌదరి, సభ్యులుగా వెంకటేశ్వరరావు, వెంకటరత్నం, పోతునూరు బ్యాంక్ అధ్యక్షుడిగా క్లస్టర్ ఇన్‌చార్జిగా ఉన్న బోడేటి మోహన్‌బాబును, సభ్యులుగా విజయ్‌కుమార్, బాలస్వామిలను, గంగన్నగూడెం బ్యాంక్‌కు కూచిపూడి వెంకట కిశోర్(బాబి) సభ్యులుగా సత్యనారాయణ, అచ్చమ్మలను, సోమవరప్పాడు బ్యాంక్ అధ్యక్షుడిగా మాగంటి వెంకటరామకృష్ణ(నాని)ను సభ్యులుగా నాగరాజు శ్రీనివాస్‌లను, కొవ్వలి బ్యాంక్ అధ్యక్షుడిగా టీడీపీ సీనియర్ నాయకులు వెలమాటి అనిల్ కుమార్‌ను, సభ్యులుగా మహేష్‌బాబు బుజ్జిలను నియమించారు. ఈ మేరకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కు, టీడీపీ మండలాధ్యక్షుడు మాగంటి నారాయణ ప్రసాద్, ఎం.నానిలకు కృతజ్ఞతలు తెలిపారు.

● ఉంగుటూరు : మండలంలో అతి పెద్ద సొసైటీగా పేరొందిన చేబ్రోలు సొసైటీ(నారాయణపురం)కి తనను ఛైర్మన్‌గా నియమించినందులకు బుధవారం మాజీ సర్పంచి ఉంగుటూరు టీడీపీ మండలాధ్యక్షులు కడియాల రవిశంకర్ ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజుకు ధన్యవాదాలు తెలిపారు. ఆయన వెంట సొసైటీ మాజీ ఛైర్మెన్, మాజీ ఎంపీపీ నెక్కలపూడి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ భర్త నూరత్తుల అయ్యప్ప, రాంధే రాజారావు, పొన్నం బుజ్జి ఉన్నారు.


వైద్యాధికారులతో మాట్లాడుతున్న జనసేన నాయకులు

ఆసుపత్రిలో సౌకర్యాలు మెరుగుపర్చాలి

వేలేరుపాడు, జూలై 9(ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున గ్రామాల్లో సీజనల్ వ్యాధులు విజృంభించే అవకాశం ఉన్నందున ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలను మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని మండల జనసేన నాయకులు వైద్యులకు సూచించారు. జనసేన మండలాధ్యక్షులు గణేశుల ఆదినారాయణ, ఆ పార్టీ నాయకులు, ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. జనసేన నాయకులు సుధాకర్, క్రాంతికుమార్, మోహన్‌దొర, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో తొలి ఏకాదశి పూజలు

ఏలూరుకార్పొరేషన్, జూలై 9(ఆంధ్రజ్యోతి): స్థానిక పాతబస్టాండ్ సెంటర్‌లోని దేవదాయ శాఖ ఆధ్వర్యంలో పాండురంగ స్వామి ఆలయం వద్ద తొలి ఏకాదశి, గురు పౌర్ణమి మహోత్సవాల్లో భాగంగా బుధవారం ఆలయ ప్రాంగణంలో శ్రీలక్ష్మీనారాయణ స్వామికి, సీతారామ స్వామికి విశేష తులసీ దళార్చన నిర్వహించారు. పురుష సూక్త సంపుటిత శ్రీలక్ష్మీనారాయణ హోమం నిర్వహించారు. ఆలయ అర్చకులు దండిబోట్ల కనకసుందర శర్మ భక్తులతో పూజలు చేయించారు. ఆలయ ఈవో సి.హెచ్. చిననాగేశ్వరరావు, సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో వాణి

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

లింగపాలెం, జూలై9(ఆంధ్రజ్యోతి): మండలంలో అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని ఎంపీడీవో కె.వాణి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. పలు శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వాణి మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు తెలు సుకోవాలన్నారు. మండలంలో జరిగే అభివృద్ధి పనులు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలన్నారు. డిప్యూటీ ఎంపీడీవో ఎ.సుందరి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆర్టీసీ స్థలాల లీజుపై చర్చ

ఏలూరు, జూలై 9(ఆంధ్రజ్యోతి):ఆర్టీసీ స్థలాలను లీజు తీసుకుని వ్యాపారాల విస్తరణకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని ఏలూరు జిల్లా ప్రజా రవాణాశాఖాధికారి(డీపీటీవో) షేక్ షబ్నం సూచించారు. కలిదిండి, భీమవరం, ఆకివీడుల్లో ఆర్టీసీ సంస్థ ఉన్న ఖాళీ స్థలాలను 15 సంవత్సరాల లీజుకిచ్చే అంశంపై ఏలూరు జిల్లా కార్యాలయంలో వివిధ వ్యాపారులతో ఆమె మాట్లాడారు. సినిమా థియేటర్ల(స్క్రీన్స్), హోటళ్లు, వస్త్ర దుకాణాల ఏర్పాటుకు ఆర్టీసీ స్థలాలు అనువుగా ఉన్నాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏలూరు డిపో మేనేజర్ బి.వాణి, ఏఈ బి.వి.రావు, సిబ్బంది హెచ్ శ్రీనివాస్, వ్యాపారులు పాల్గొన్నారు.

గోసంరక్షణశాలకు దాణా

ద్వారకాతిరుమల, జూలై 9(ఆంధ్రజ్యోతి): చినవెంకన్న గోసంరక్షణ ట్రస్టునకు ఓ దాత బుధవారం 10టన్నుల దాణాను కానుకగా ఇచ్చారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మూలపాడుకు చెందిన నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు స్వామి, అమ్మవార్లను దర్శించిన అనంతరం లారీలో తెచ్చిన ఈ దాణాను గోశాలలో ఉన్న గోవులకు వినియోగించాలని కోరారు. సిబ్బంది కోదండ రామాచార్యులు పాల్గొన్నారు.

నూతన బోరు పనులు ప్రారంభం

ద్వారకాతిరుమల, జూలై 9(ఆంధ్రజ్యోతి): పి.కన్నాపురం పంచాయితీ దాడవల్లి గ్రామంలో నూతన బోరు నిర్మాణానికి బుధవారం శ్రీకారం చుట్టారు. జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ.6 లక్షలతో ఏర్పాటు చేసే బోరుకు పార్టీ మండలాధ్యక్షుడు లంకాసత్యన్నారాయణ భూమి పూజ చేశారు. నేతలు నాదెళ్ల వెంకటేశ్వరరావు, కూరపాటిరమేష్, శ్రీనివాసరావు, శివ, పంచాయతీ కార్యదర్శి సప్తగిరి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

జీలుగుమిల్లి, జూలై 9(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. కామయ్యపాలెంలో ఊర చెరువు వద్ద రూ.3.90 లక్షలతో కల్వర్టు, రూ.4.50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాన చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, నాయకులు పసుపులేటి రాము, బండారు అనిల్ కుమార్, గూడపాటి అరుణ్ కుమార్, సర్పంచ్ బోడిక బోగేశ్వరరావు ఉన్నారు.

మెగా పేరెంట్స్ డేకు ఏర్పాట్లు

పెదపాడు, జూలై 9(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ డే వేడుకలు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో నిర్వహిస్తున్నట్టు పెదపాడు మండల విద్యాశాఖాధికారి సబ్బితి నరసింహమూర్తి తెలిపారు. అన్ని పాఠశాలల్లో ఉదయం 9 గంటలకు మెగా పేరెంట్స్ డే వేడుకలు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,పేరెంట్స్ కమిటీ, ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, దాతల సమక్షంలో నిర్వహించడంతో పాటుగా విద్యార్థుల ప్రగతిపై తల్లిదండ్రులకు వివరించారు. కావున తల్లిదండ్రులు తమ పిల్లలు చదివే పాఠశాలలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొనాలని ఎంఈవో కోరారు.



పాన్ షాపుల్లో తనిఖీలు

కామవరపుకోట, జూలై 9(ఆంధ్రజ్యోతి): కామవరపుకోటలో పాన్ షాపుల్లో సిగరెట్స్, పొగాకు ఉత్పత్తుల అమ్మకాలు తదితర అంశాలపై తడికలపూడి ఎస్.ఐ. పి.చిన్నారావు ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పలు షాపులకు పెనాల్టీలను విధించారు. నిషేధిత ఉత్పత్తులు విక్రయాలు జరిపితే కేసులు నమోదు చేస్తామంటూ పోలీసులు హెచ్చరించారు.



గొడౌన్ల పరిశీలన

కుక్కునూరు, జూలై 9(ఆంధ్రజ్యోతి): కుక్కునూరు మండలంలో కొత్తగా సొసైటీ ఏర్పాటు చేయనున్నారు. ఈ క్రమంలో జిల్లా డీసీఎంఎస్ ఛైర్మన్ చాగంటి మురళీకృష్ణ కుక్కునూరులో పలు గొడౌన్లను పరిశీలించారు. సొసైటీ ఏర్పాటు చేసిన క్రమంలో రైతులకు ఎరువులు, విత్తనాలు సబ్సిడీపై అందనున్నాయి. కుక్కునూరు సొసైటీ ఏర్పాటు చేస్తున్న క్రమంలో ఎరువుల నిల్వ కోసం గొడౌన్లు పరిశీలిస్తున్నట్లు ఛైర్మన్ మురళీకృష్ణ తెలిపారు. టీడీపీ మండలాధ్యక్షుడు ములిశెట్టి నాగేశ్వరరావు, వ్యవసాయాధికారి బాలాజీ, ఉపసర్పంచ్ పిచ్చుకరాజు పాల్గొన్నారు.

అన్నదాత పేర్లు సరిచూసుకోండి

భీమడోలు, జూలై 9 : అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ అర్హుల జాబితాను రైతు సేవా కేంద్రాల్లో ఉంచామని రైతులు తమ పేర్లు జాబితాలో ఉన్నదీలేనిది సరి చూసుకోవచ్చని భీమడోలు ఏడీఏ ఉషారాజ కుమారి అన్నారు. పోలసానపల్లిలో జరిగిన పొలంబడి కార్యక్రమంలో ఏడీఏ పాల్గొని రైతులకు సూచనలు చేశారు. అన్నదాతలో పేర్లు లేకపోతే వ్యవసాయ అధికారులను సంప్రదించాలన్నారు.


రైతులకు సూచనలిస్తున్న అధికారులు

అంకితభావంతో పనిచేయాలి

చాట్రాయి, జూలై 9(ఆంధ్రజ్యోతి): పంచాయతీల పురోగతికి సచివాలయాల సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని ఎంపీడీవో విజయలక్ష్మి కోరారు. చాట్రాయి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండలంలోని అన్ని సచివాలయాల సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ప్రతి ఉద్యోగి తమకు నిర్దేశించిన పనులు చేసి పంచాయతీని అభివృద్ధి చేస్తే జిల్లా, రాష్ట్ర, కేంద్ర స్థాయిల్లో అవార్డులు అందజేస్తారని అన్నారు. రిసోర్స్ పర్సన్స్ పలు అంశాలపై శిక్షణనిచ్చారు.

ప్రజలకు సురక్షిత తాగునీరు అందించాలి

కైకలూరు, జూలై 9(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో రక్షిత మంచినీటి పథకాల ద్వారా ప్రజలకు సురక్షిత తాగునీరందించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ఆర్. ఫణీంద్ర అన్నారు. బుధవారం తామరకొల్లు, వేమవరప్పాడు గ్రామాల్లో రక్షిత మంచినీటి పథకాలను ఆయన పరిశీలించారు. క్లోరినేషన్ చేసిన తాగునీరు విడుదలచేయాలన్నారు. గ్రామాల్లో చెత్తా చెదారం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.



కైకలూరులో సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ



మండవల్లిలో అంగన్వాడీ వర్కర్ల నిరసన



ముదినేపల్లిలో పీఏసీఎస్ ఉద్యోగుల ధర్నా



నూజివీడులో కార్మిక సంఘాల నిరసన



కలిదిండిలో సీఐటీయూ, ప్రజా సంఘాల ర్యాలీ

లేబర్ కోడ్స్ రద్దుచేయాల్సిందే!

నినదించిన కార్మికులు
ధర్నాలు, ర్యాలీలు, మానవహారాలు
సార్వత్రిక సమ్మె సక్సెస్

కైకలూరు, జూలై 9(ఆంధ్రజ్యోతి): కార్మికుల హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తే తగిన గుణపాఠం తప్పదని రాష్ట్ర రైతు సంఘం సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్ హెచ్చరించారు. జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం కైకలూరులో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం తాలుకా సెంటర్లో రాస్తారోకో, మానవహారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ 4 లేబర్ కోడ్స్ వల్ల కార్మికులకు మనుగడ లేకుండా పోతుందని ఎన్నో పోరాటల ఫలితంగా కార్మికులకు 8గంటల పనివిధానాన్ని తెచ్చుకున్నామని వాటికి తిలోదలకాలు ఇస్తూ 10 గంటల పనిదినాన్ని తీసుకురావడం దారుణమన్నారు. అలాగే అంగన్వాడీ, ఆశా, ఆటోడ్రైవర్లు, హమాలీ కార్మికులు, పంచాయతీ, భవననిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ మండల కార్యదర్శి కె లాజర్, అంగన్వాడీల జిల్లా అధ్యక్షురాలు పి సుజాత, ఆశావర్కర్స్ యూనియన్ నాయకురాలు శ్యామలత, అనిత, ఆటోవర్కర్స్యూనియన్ నాయకులు బొక్కా వెంకట్రావు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకుడు బోను అనిల్కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మండవల్లి: మండవల్లిలో బుధవారం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడీ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. కేంద్రం 29 కార్మిక చట్టాలను 4 కోడ్లుగా విభజించిందని, తక్షణమే వాటిని రద్దు చేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. మండలంలో సార్వత్రిక బంద్ మిశ్రమంగా జరిగింది.

కలిదిండి: లేబర్ కోడ్స్ను రద్దు చేయాలని కలిదిండిలో బుధవారం సీఐటీయూ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం రూ.2600 ఇవ్వాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు చట్టం చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శేషపు మహంకాళిరావు, సీఐటీయూ మండల అధ్యక్షులు జక్కుల మహేష్, అబిదా బేగం, ప్రజా సంఘాల నాయకులు భాస్కర్రావు, మేనకా లక్ష్మీ, రమాదేవి, శ్రీనివాసరావు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ముదినేపల్లి: సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం ముదినేపల్లి మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఉద్యోగులు తమ విధులు బహిష్కరించారు. ప్లకార్డులతో ముదినేపల్లి సహకార బ్యాంక్కు బ్రాంచి కార్యాలయం వద్ద ప్రదర్శన నిర్వహించారు. బ్యాంక్ను కూడా బంద్ చేయించారు. ఉద్యోగ విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంచాలని, సంఘాల్లో నియామకాలు చేపట్టాలని, కార్మికుల హక్కులను హరించే లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. బ్రాంచి సూపర్ వైజర్ నాగ భూషణం, పీఏసీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లెం శ్రీనివాసరావు, నాయకులు సమ్మెలో పాల్గొన్నారు. కేంద్రం లేబర్ కోడ్లు రద్దు చేయాలని, కార్మికుల హక్కులను కాపాడాలని కోరుతూ బుధవారం ముదినేపల్లిలో సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వివిధ శాఖల ఉద్యోగులు, కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.లెనిన్, సీఐటీయు మండల అధ్యక్షురాలు సూరపనేని అరుణ కుమారి ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు, మధ్యాహ్న భోజనం ఏజెన్సీ నిర్వాహకులు, ఆశా వర్కర్లు తదితరులు ఈ ప్రదర్శనలో పాల్గొని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, వేతనాలు పెంచాలని నినాదాలు చేసి మానవహారం నిర్వహించారు.

నూజివీడు నియోజకవర్గంలో..

నూజివీడు: కార్మిక హక్కులపై దాడులకు పాల్పడుతున్న కార్పొరేట్ వర్గాల తీరుపై ఉద్యమించడానికి కార్మికులు సిద్ధం కావాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు చలసాని రామారావు అన్నారు. కేంద్రం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా బుధవారం జరిగిన నిరసన కార్యక్రమంలో భాగంగా నూజివీడులో పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ సమీపంలో జరిగిన కార్మిక సంఘాల బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ కేంద్రం కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను అమలు చేసేలా ప్రయత్నిస్తోందని దీనిని కార్మిక సంఘాలు వ్యతిరేకించాలన్నారు. సిఐటియు నాయకుడు జి రాజు మాట్లాడుతూ సాంకేతికత పేరుతో కార్మిక వర్గంపై ప్రభుత్వం ఒత్తిడి పెంచుతోందన్నారు. వివిధ కార్మిక సంఘాలు నాయకులు చాట్ల పుల్లారావు, అక్కినేని ఆంజనేయప్రసాద్, మాదిరెడ్డి శ్రీనివాసరావు, కే వేణుగోపాలరావు ప్రసంగించారు.

చాట్రాయి: చాట్రాయిలో వామపక్షాల ఆధ్వర్యంలో కార్మిక సమ్మె జయప్రదమైంది. ఆశావర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, మధ్యాహ్న భోజనం సిబ్బంది. పీఏసీఎస్, భవన నిర్మాణ కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. కార్మికులు ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం, కేడీసీసీ బ్యాంకు వద్ద ధర్నా నిర్వహించారు. వామపక్ష నాయకులు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, కార్మిక చట్టాలు పునరుద్ధరించాలని, ఉద్యోగులు, కార్మికులకు నష్టం కలిగించే విధంగా ప్రభుత్వాలు పనిగంటలు పెంచటం దారుణమన్నారు. నియోజకవర్గ సీపీఐ నాయకుడు ఈవి శ్రీనివాస్, లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి డి పుల్లారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కొమ్ము ఆనందం, ఆశా వర్కర్ల సంఘం నాయకులు పాల్గొన్నారు.

ముసునూరు: కార్మికులకు కనీస వేతనం రూ 26వేలు ఇవ్వాలని సీఐటీయూ మండల కార్యదర్శి కొడవలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం ముసునూరు మెయిన్ సెంటర్లో అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం, నేషనల్ హెల్త్ మిషన్, సమగ్ర శిక్ష, వెలుగు, మెప్మా, సేంద్రియ వ్యవసాయం, 108, 104ల్లో పనిచేస్తున్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, లేబర్ కోడ్స్ను వెంటనే రద్దు చేయాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి చాకిరి శివ నాగరాజు డిమాండ్ చేశారు. బుధవారం ఆగిరిపల్లిలో సీఐటీయూ, కార్మిక, రైతు వ్యవసాయ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సీఐటీయూ, కార్మిక సంఘ నాయకులు కేవీకేఎస్ ప్రసాద్, రాజులపాటి చంటి, ముత్యాల నరేష్, కే అమృత, సీహెచ్ నీలాంబరి, విజయ్కుమారి పాల్గొన్నారు.



కైకలూరులో అరుణాచలం వెళ్లే ఎక్స్ప్రెస్ రైలుకు స్వాగతం పలుకుతున్న కూటమి నేతలు, భక్తులు

అరుణాచలం ఎక్స్ప్రెస్కు ఘన స్వాగతం

కైకలూరు, జూలై 9(ఆంధ్రజ్యోతి): నరసాపురం నుంచి అరుణాచలం వెళ్లే ప్రత్యేక రైలుకు కైకలూరు రైల్వే స్టేషన్లో భక్తులు, కూటమి నేతలు స్వాగతం పలికారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు నరసాపురం నుంచి అరుణాచలం వెళ్లే వీక్లి ఎక్స్ప్రెస్ రైలు కైకలూరు రైల్వేస్టేషన్కు చేరుకోగా భక్తులు అప్పటికే రిజర్వేషన్ చేయించుకుని ఉండడంతో స్టేషన్ భక్తులతో కిటకిటలాడింది. కూటమి నేతలు రైలుకు స్వాగతం పలికి రైలు డ్రైవర్లను సత్కరించి స్వీట్లు అందజేశారు. కైకలూరు షిర్డి సాయి ధ్యానమందిరం అధ్యక్షుడు కొణిజేటి శ్రీనివాసరావు, మహిళా భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠలరావు మాట్లాడుతూ ఈ ప్రత్యేక రైలును 3 నెలల పాటే కాక నిరంతరం వెళ్లేలా చూడాలన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు పెన్మెత్స త్రినాధరాజు, కూటమి నేతలు పోత్తూరి వాసురాజు, కెకె బాబు, చెరుకువాడ బలరామరాజు, వీరాబత్తిన సుధా, బోడావుల జగదీష్, సమయం ఏసుబాబు, పడమటి వాసు, మంగినేని రామకృష్ణ, ముదునూరి కొండరాజు తదితరులు పాల్గొన్నారు.



మేడమ్.. ఇక్కడే ఉండొచ్చుగా...

ఉపాధ్యాయిని పట్ల విద్యార్థుల అభిమానం

ముదినేపల్లి, జూలై 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెదలపాత్రు ప్రాథమిక పాఠశాల సెకండరీ గ్రేడ్ టీచరుగా రెండేళ్లపాటు విధులు నిర్వహించి పామర్రు మండలం కొండిపర్రు పాఠశాలకు బదిలీ అయిన జంగం జయలక్ష్మిని హెచ్ఎం రఘురామయ్య, ఉపాధ్యాయిని విజయ కుమారి, ఎస్ఎంసీ సభ్యులు బుధవారం ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికిన సమయంలో భావోద్వేగ పరిస్థితి ఏర్పడింది. విద్యార్థులు జయలక్ష్మిని చుట్టుముట్టి మేడమ్ ఇక్కడే ఉండొచ్చుగా అంటూ ప్రాధేయపడ్డారు. విద్యార్థుల అభిమానానికి ఉపాధ్యాయిని జయలక్ష్మి కళ్లు చమర్చాయి. టీచర్లు విద్యార్థుల పట్ల ప్రేమ, ఆదరణ చూపితే వారి అభిమానం పొందవచ్చునని చెప్పేందుకు ఇదో నిదర్శనం.

మార్కెట్ మాటేమైంది?

(5వ పేజీ తరువాయి)

మేకా ప్రతాప అప్పారావు ఎటూ తేల్చుకోలేక చివరి ఆర్నెళ్లలోనే ఎన్నికల ముందు ప్రకటించారు. ఇప్పుడదే ఆన వాయితీని కొనసాగిస్తారా.. లేదా ఈసారైనా ప్రకటిస్తారా అనేది సందేహంగానే ఉంది.

మార్కెట్ కమిటీల్లో జాప్యమెందుకు ?

మార్కెట్ కమిటీల ప్రకటనలో జరుగుతున్న జాప్యంపై కూటమిలోనూ భిన్నాభిప్రాయాలున్నాయి. జిల్లా వ్యాప్తంగా తొమ్మిది మార్కెట్ కమిటీలుండగా, వీటిలో చింతలపూడి, భీమడోలు, కైకలూరు, కలిదిండి, నూజివీడు కమిటీలను ఇప్పటివరకు ప్రకటించలేదు. కైకలూరు నియోజకవర్గంలో రెండింటికి ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఇప్పటికే సిఫార్సులు చేశారు. అయితే ప్రభుత్వ పరంగా క్లియరెన్స్ ఇవ్వలేదు. సాధ్యమైనంత మేర కూటమి పక్షాన ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే అభీష్టం మేరకే కమిటీలను ప్రకటించాలని ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారు. ఈ నేపథ్యంలోనే కమిటీల్లో చైర్మన్ పదవులు, డైరెక్టర్ పదవులు కూటమిలో భాగస్వామ్య పక్షాలకు చెందిన వారితో సమతూకంగా నియమించాలని కీలక నిర్ణయం కూడా జరిగింది. అయినా కమిటీలను నామినేటెడ్ చేయడంలో ప్రభుత్వ పరంగానే ఆలస్యం జరుగుతోంది. ఈ నెల రెండో వారం లేదా ఆ తర్వాత సాధ్యమైనంత మేర మార్కెట్ కమిటీలను రాష్ట్రవ్యాప్తంగా సంపూర్ణంగా నామినేటెడ్ చేయబోతున్నట్టు చెబుతున్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	122, 131, 142
చికెన్ విత్ స్కిన్	234
చికెన్ స్కిన్లెస్	244
నెక్ కోడి గుడ్డు ధర (100)	
విజయవాడ జోన్ రైతు ధర రూ.475	



నరసాపురంలో పర్యటిస్తున్న మంత్రి నిమ్మల

చింతలపూడి ఎత్తిపోతలకు ప్రాధాన్యం

జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

చాట్రాయి, జూలై 9(ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్, ఏలూరు జిల్లాలో 5 లక్షల ఎకరాలకు మెట్ట భూములకు సాగునీరు, వందల గ్రామాలకు తాగునీరు అందించటానికి సంకల్పించిన చింతలపూడి ఎత్తిపోతల పథకానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేస్తుందని రాష్ట్ర జల వనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. చాట్రాయి మండలం సమీపాన ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం నరసాపురంలో బుధవారం రాత్రి జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుతో కలిసి మంత్రి నిమ్మల పాల్గొన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోలవరం, పట్టిసీమ ప్రాజెక్టులకు కూటమి సర్కార్ ఎంత ప్రాధాన్యత ఇస్తున్నదో చింతలపూడికి కూడా అంతే ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం నిర్వాకం వలన చింతలపూడి ఎత్తిపోతల పథకానికి దుర్దశ వచ్చిందని విమర్శించారు. 2017లో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం ఈ పథకానికి రూ. 4,909 కోట్లు నిధులు కేటాయించి, రెండు ఫేజులు కలిపి సుమారు 50 శాతం పైగా పనులు పూర్తి చేసిందన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం 5 ఏళ్ళ పాటు ఒక్క తట్ట మట్టి కూడా వేయకుండా పథకాన్ని భ్రష్టు పట్టించిందన్నారు. పర్యావరణ అనుమతుల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను వైసీపీ ప్రభుత్వం సీరియస్గా తీసుకోకపోవటం వల్ల వర్క్ స్టాప్ ఆర్డర్ ఇచ్చిందన్నారు. అన్ని అనుమతులు తీసుకొని చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేసి తీరుతామని హామీ ఇచ్చారు.

ఆగిరిపల్లి: మల్లిబోయినపల్లిలో టీడీపీ మండల అధ్యక్షుడు నక్కనబోయిన వేణు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. కరపత్రాలను అందజేసి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మాజీ సర్పంచ్ మొర్ల నాగరాజు, పార్టీ గ్రామ అధ్యక్షులు మట్టా వేణు తదితరులు పాల్గొన్నారు. తోటపల్లిలో పార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, కరపత్రాలను అందజేశారు. తోటపల్లి మాజీ సర్పంచ్, పార్టీ నూజివీడు నియోజకవర్గం పార్టీ బీసీ సెల్ నాయకులు ఆరేపల్లి శ్రీనివాసరావు, గ్రామ ప్రధాన కార్యదర్శి కలపాల ఉదయ్కుమార్ పాల్గొన్నారు.

ముసునూరు: కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమని టీడీపీ గ్రామ అధ్యక్షులు ఉప్పలపాటి గణేష్ అన్నారు. బుధవారం గోపవరంలో సుపరిపాలన తొలి అడుగు-ఇంటింటికి టీడీపీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏడాదిలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ, కరపత్రాలను నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వ విధ్వంస పాలన నుంచి రాష్ట్రాన్ని గాడిలో పెట్టి సంక్షేమాన్ని, అభివృద్ధిని కూటమి ప్రభుత్వం పరుగులు పెట్టిస్తోందన్నారు. ఏడాది పాలనలో సూపర్ సిక్స్ హామీలను 75శాతం నేరవేర్చి ఇది మంచి ప్రభుత్వమని ప్రజల మన్ననలు పొందుతోందన్నారు. అలాగే యల్లాపురం, బలివే గ్రామాల్లో జరిగిన సుపరిపాలన తొలి అడుగులో టీడీపీ మండల అధ్యక్షులు గద్దె రఘుబాబు పాల్గొని ప్రజలకు అమలు చేసిన సంక్షేమం, జరిగిన అభివృద్ధిని వివరించి, సమస్యను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ గ్రామ అధ్యక్షులు బాలయ్య, కాంట్రు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



దాతలను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్

కళాశాలకు ఫ్యాన్లు, కుర్చీల వితరణ

కైకలూరు, జూలై 9(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కళాశాలకు దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని ప్రిన్సిపాల్ డాక్టర్ వై శ్రీలత అన్నారు. బుధవారం కైకలూరు వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రూ.లక్ష విలువైన కుర్చీలు, ఫ్యాన్లు వితరణ చేసిన దాతలను ఘనంగా సన్మానించారు. కళాశాలకు చెందిన పూర్వ విద్యార్థులు కైకలూరుకు చెందిన గాదంశెట్టి మోహన్ 10 ఫ్యాన్లు, దొడ్డిపట్లకు చెందిన ఆగోళ్ళ ఫణి 25 కుర్చీలు, ఆగోళ్ళ ఆనంద్ 10 ఫ్యాన్లు, కళాశాల రిటైర్డ్ అధ్యాపకులు డి. ఉదయ ప్రకాష్ 50 కుర్చీలు, నల్లూరి శ్రీనివాసరావు 50 కుర్చీలను వితరణ చేశారు. వీటిని నూతనంగా నిర్మించిన ఆడిటోరియంలో వినియోగిస్తామని ప్రిన్సి పాల్ తెలిపారు. దాతలను అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ అడపా కేదారి, అధ్యాపకులు నున్న శ్రీనివాసరావు, డాక్టర్ జాలబాబు, డాక్టర్ వేదాంతం, జగన్మోహనరావు, డాక్టర్ హరిప్రసాద్, డాక్టర్ సంధ్య పాల్గొన్నారు.

పంట కాలువల్లో వ్యర్థాలు వేయొద్దు

కైకలూరు, జూలై 9(ఆంధ్రజ్యోతి): పంటకాలువల్లో వ్యర్థాలు వేయకుండా ప్రజలు సహకరించాలని కైకలూరు డీసీ చైర్మన్ పొత్తూరి వాసురాజు అన్నారు. బుధవారం కైకలూరు పట్టణంలోని పంటకాలువల్లో తూడు, గుర్రపుడెక్క, చెత్త తొలగింపు పనులను, ఆటపాకలో ఎక్స్కవేటర్తో కాలువలో చెత్త తొలగింపు పనులను పరిశీలించారు. కాలువ గట్టు వెంబడి పలువురు దుకాణాదారులకు అవగాహన కల్పించారు.

మెగా పీటీఎంపై ట్రయల్ రన్

నూజివీడు, జూలై 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం మెగా పీటీఎం (తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం) జరపనున్న నేపథ్యంలో బుధవారం నూజివీడు మండలం అన్నవరంలోని జడ్పీ హైస్కూల్ ఆవరణలో ట్రయిల్ రన్ నిర్వహించినట్లు పాఠశాల హెచ్ఎం విజయ కుమారి తెలిపారు. విద్యార్థుల ప్రగతి వారి తల్లితండ్రులతో చర్చించి పాఠశాలల్లో టాయిలెట్లు శుభ్రత, పిల్లల భద్రత, ఆరోగ్యంపై తీసుకోవల్సిన జాగ్రత్తలు, ప్రచార పరిశుభ్రతపై పలు విషయాలపై తల్లిదండ్రులతో కలిసి చర్చించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగానే ట్రైయిల్ రన్ నిర్వహించామని ఆమె వివరించారు.

సారా రహిత జిల్లాగా ఏలూరు



నూజివీడు ఎక్సైజ్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న అసిస్టెంట్ కమిషనర్ ప్రభుకుమార్

నూజివీడు, జూలై 9 (ఆంధ్రజ్యోతి): సారా రహిత జిల్లాగా ఏలూరు జిల్లాను త్వరలో ప్రకటించనున్నట్లు ఏలూరు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ కెవిఎన్ ప్రభుకుమార్ తెలిపారు. బుధవారం నూజివీడు ఎక్సైజ్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేసి మాట్లాడుతూ సారా అరికట్టడానికి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నవోదయం 2.0 విజయవంతంగా నడుస్తోందన్నారు. జిల్లాలో మొత్తం 140 సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ఆయా గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. 800 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. 101 గ్రామాలను సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఏలూరు జిల్లాలో 2024తో పోలిస్తే ఈ ఏడాది 14 శాతం మద్యం అమ్మకాలు పెరిగాయన్నారు. నూజివీడు, చింతలపూడి ప్రాంతాల్లో ఏలూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇద్దరిని పీడీ యాక్ట్ కింద అరెస్టు చేసి జైలుకు పంపడం జరిగిందన్నారు. నూజివీడు సర్కిల్ కార్యాలయం పరిధిలో 47 గ్రామాలను సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దామన్నారు. బెల్ట్ షాపులను నిర్వహించినట్లు ఆధారాలు లభిస్తే మండల తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేస్తామన్నారు. గంజాయి దుష్పరిణామాలపై విద్యార్థులకు వివరిస్తున్నట్లు తెలిపారు. బెల్ట్ షాపులు, మద్యం దుకాణాలలో అక్రమ సిట్టింగ్లు, నాటు సారా వ్యవహారాలు సమాచారాన్ని తమ దృష్టికి తేవాలన్నారు. నూజివీడు ఎక్సైజ్ సిఐ మస్తానయ్య పాల్గొన్నారు.

మెనూ ప్రకారం ఫుడ్ అందించాలి

ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ ప్రతాపరెడ్డి



గుడ్ల నాణ్యత పరిశీలిస్తున్న ప్రతాపరెడ్డి

ద్వారకాతిరుమల/ భీమడోలు జూలై 9 (ఆంధ్రజ్యోతి): అధికారులు కక్కుర్తిపడకుండా మనస్సాక్షితో పనిచేసి విద్యార్థులకు సక్రమంగా మెనూ ప్రకారం భోజనం అందించాలని ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయప్రతాపరెడ్డి అన్నారు. ద్వారకా తిరుమల అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్లో ఉంచిన ఆహారపదార్థాల నిల్వలను పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఆహారాన్ని ఆయన స్వయంగా రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో పలుచోట్ల ఆకస్మిక తనిఖీలు చేశామన్నారు.ద్వారకా తిరుమల గురుకులంలో వర్కర్ల కొరతను గుర్తించామని, 682 మంది విద్యార్థులకు కేవలం నలుగురు పనివారున్నారని, 80 మందికి ఒక వర్కరు ఉండాలన్నది నిబంధనని కనీసం ఇంకో ఇద్దరిని నియమించేలా ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా పిల్లలతో కలసి భోజనం చేసి వంట చేసిన వారిని అభినందించారు.

పాఠశాలలు, రేషన్ షాపులు తనిఖీ

భీమడోలు: జిల్లాలో పలు పాఠశాలలు, రేషన్ షాపులు, ఎంఎల్ఎస్ పాయింట్లను బుధవారం విజయప్రతాప్రెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా ఏలూరు, భీమడోలు, ద్వారకా తిరుమల మండలాల్లో పర్యటించారు. తొలుత ఏలూరు మహాత్మ జ్యోతిబా పూలే బాలికల పాఠశాలలో వంటశాల, స్టోర్ రూమ్ పరిశీలించారు. గుడ్లు బరువు 45 నుంచి 55 గ్రాముల ఉండవలసిన గుడ్లు కొన్ని బరువు కేవలం 31 గ్రాములు ఉండం గమనించి వీటికి సంబంధించిన సప్లయర్స్ సంప్రదించి తక్కువ బరువు ఉన్న గుడ్లను వెంటనే రీప్లేస్మెంట్ చేయాలని, ఇక నుంచి ఇలాంటి పొర పాట్లు జరగ కూడదని హెచ్చరించారు. ఫుడ్ మెనూ ప్రకారంగానే ఇస్తున్నారని హాస్టల్లో అన్ని సౌకర్యాలు బాగున్నాయని విద్యార్థులు చెప్పారు. నచ్చని ఉప్మా తొలగించి ఎగ్ రైస్ ఇవ్వవలసిందిగా ప్రిన్సిపాల్కు సూచించారు. భీమడోలు మండలం గుండుగొలనులో ప్రభుత్వ రేషన్ షాపు, మండల పరిషత్ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. జడ్పీ హైస్కూలులో వంటశాలలు పరిశీలించగా పిల్లలకు వండే రైస్లో విటమిన్స్తో కూడిన పోర్టిఫైడ్ రైస్ ప్రభుత్వం ఇస్తున్నదని, ఈ రైస్ గంజి వార్చకూడదని నిబంధనలు ఉండగా గంజి వంచుతున్నారని, దీనిపై విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జిల్లాలో ప్రతి పాఠశాలలో గంజి వంచకుండా స్కూల్ హెడ్మాస్టర్లకు సూచనలు చేయాలని ఆదేశించారు. పాతూరు ఎంఎల్ఎస్ పాయింట్ పరిశీలించారు. రేషన్ బియ్యం రేషన్ డీలర్లకు బస్తా ప్రకారం కాకుండా తూకం ప్రకారమే రేషన్ డీలర్లకు అందజేయాలన్నారు. తనిఖీల్లో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి నాగరాణి, పౌరసరఫరాల సంస్థ డీఎం శివ రామ మూర్తి, డీఎస్వో విలియమ్స్, లీగల్ మెట్రాలజీ, ఫుడ్ సేఫ్టీ అధికారులు పాల్గొన్నారు.

పెయ్యేరు పంచాయతీపై నేటి విచారణ రద్దు

ముదినేపల్లి, జూలై 9 (ఆంధ్రజ్యోతి): ముదినేపల్లి మండలం పెయ్యేరు పంచాయతీపై వచ్చిన అభియోగాలపై గురువారం జరగాల్సిన విచారణ రద్దయింది. తొలుత ఈ విచారణను జంగారెడ్డిగూడెం డివిజనల్ పంచాయతీ అధికారి కార్యాలయంలో జరుగుతుందని డీపీవో ఆదేశాల మేరకు డీఎల్పివో నికేల్ నోటీసులు జారీ చేశారు. ఈ విచారణ రద్దయినట్లు బుధవారం సాయంత్రం పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదుదార్లకు ఫోన్ ద్వారా సమాచారం అందజేశారు.

ఆర్టీసీ స్థలాల లీజుతో వ్యాపార విస్తరణ

ఏలూరు, జూలై 9(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ స్థలాలను లీజు తీసుకుని వ్యాపారాల విస్తరణకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని ఏలూరు జిల్లా ప్రజా రవాణాశాఖాధికారి(డీపీటీవో) షేక్ షబ్బం సూచించారు. కలిదిండి, భీమవరం, ఆకివీడుల్లో ఆర్టీసీ ఖాళీ స్థలాలను 15 ఏళ్లపాటు లీజులకిచ్చే అంశంపై ఏలూరు జిల్లా కార్యాలయంలో పలువురు వ్యాపారులతో అవగాహన కార్యక్రమంలో బుధవారం ఆమె మాట్లాడారు. బంగారం, సినిమా థియేటర్లు(స్క్రీన్స్), హోటల్, వస్త్ర దుకాణాల ఏర్పాటుకు ఆర్టీసీ స్థలాలు అనువుగా ఉన్నాయన్నారు. ఏలూరు డిపో మేనేజర్ బి. వాణి, ఏఈ బీవీ రావు, సిబ్బంది, పలువురు వ్యాపారులు పాల్గొన్నారు.

పనుల ప్రణాళికలపై శిక్షణ

ముదినేపల్లి, జూలై 9 (ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి ప్రణాళిక, నిధుల కేటాయింపు తదితర అంశాలపై బుధవారం ముదినేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీ పురోగతి సూచిక శిక్షణ పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, ఎంపీడీవో వై రామకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో అశోక్ పాల్గొని పంచాయతీల్లో పనుల ప్రణాళికలు రూపొందించి ప్రజావసరాలు తీర్చేందుకు కృషి చేయాలని కోరారు.

టీడీపీ నాయకుడు సీతారామయ్య మృతి

ముదినేపల్లి, జూలై 9 (ఆంధ్రజ్యోతి): కొరగుంటపాలెం మాజీ ఎంపీటీసీ, టీడీపీ సీనియర్ నాయకుడు గుండెపోటుతో బుధవారం ఉదయం మృతి చెందారు. 1982లో ఎన్టీఆర్ పిలుపు మేరకు టీడీపీలో చేరిన ఆయన పార్టీకి అంకితభావంతో సేవలందించారు. ఎంపీటీసీగా గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించారు. ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొడాలి వినోద్, నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, పార్టీ గ్రామ నాయకుడు బత్తుల రవి కుమార్ సీతారామయ్య భౌతికకాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.

తల్లిపై కత్తిపీటతో తనయుడి దాడి

ముదినేపల్లి, జూలై 9 (ఆంధ్రజ్యోతి): తాగిన మైకంలో తనయుడు కన్నతల్లిని కత్తిపీటతో కొట్టి తీవ్ర గాయాలకు గురి చేసిన ఘటన వాడవల్లిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన ఎన్. విజయకుమార్ తరచూ తాగిన మైకంలో తల్లిదండ్రులపై దాడి చేస్తుంటాడు. మంగళవారం రాత్రి బాగా మద్యం తాగి వచ్చి అనారోగ్యంతో మంచంలో పడి ఉన్న తల్లి మేరిమ్మ తలపై కత్తిపీటతో కొట్టడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమెను భర్త నాగేశ్వరరావు 108లో గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్ఐ వీరభద్రరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేకాట శిబిరంపై దాడి

కైకలూరు, జూలై 9(ఆంధ్రజ్యోతి): కైకలూరు మండలం ఉప్పుటేరు రైల్వే ట్రాక్ వద్ద నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై దాడి చేసిన నలుగురు జూదరులను అదుపులోకి తీసుకుని రూ.35 వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్సై వి రాంబాబు తెలిపారు. బుధవారం సాయంత్రం ఉప్పుటేరు రైల్వే బ్రిడ్జి వద్ద పేకాట శిబిరం నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించగా అల్లాడి లీలా కృష్ణ అనే వ్యక్తితో పాటు మరో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నామన్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.